TIMES OF VARTHA (11-03-2025)MA_times of varha main (13-2).qxd 3/11/2025 5:54 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ మంగళవారం, 11 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 215 పేజీలు 08 వెల : 6/-

పడకేసిన భువనగిరి మున్సిపల్ పాలన?

- పొంచి ఉన్న వేసవి మండుటెండలు.. అడుగంటి పోతున్న భూగర్భ జలాలు 8లో..
- సమ్మర్ క్రాష్ ప్రోగ్రాంను సిద్ధం చేయని కమిషనర్- మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు
- సమస్యల పరిష్కారం కోరుతూ భువనగిరి మున్సిపాలిటీ చుట్టూ తిరుగుతున్న ప్రజలు
- మీటింగ్‌ల పేరిట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్?

అప్పులు తీసుకొచ్చి బడా కాంట్రాక్టర్లకు పంచుతున్న రేవంత్ సర్కార్

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2లో..

దద్దరిల్లిన పార్లమెంట్

- లోక్‌సభలో ఎన్ఈపీ రాజ్యసభలో డీలిమిటేషన్
- ఉభయ సభల్లో ప్రతిపక్షాల వాకౌట్
- బడ్జెట్ సమావేశాల రెండోదశ మొదటి రోజు సభాపర్వం

న్యూఢిల్లీ : పార్లమెంటులో ఉభయసభలు దద్దరిల్లాయి. నూతన విద్యా విధానం (ఎన్ఈపీ), త్రిభాషా విధానం, డీలిమిటేషన్ అంశాలపై పార్లమెంట్ ఉభయ సభలూ అట్టుడికాయి. లోక్‌సభలో ఎన్ఈపీ, త్రిభాషా విధానంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలను నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. రాజ్యసభలో డీలిమిటేషన్ పై ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ తమిళనాడులోని డీఎంకేపై విమర్శలు చేయడంతో ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. డీఎంకే, ఇతర ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నిరసనకు దిగడంతో 30 నిమిషాల పాటు సభ వాయిదా పడింది. పీఎం స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) పథకంపై అడిగిన ఒక ప్రశ్నకు.. తమిళనాడు ప్రభుత్వం రెండు నాల్కల ధోరణితో వ్యవహిస్తున్నదని మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తప్పుపట్టారు. ఎంఓయూపై సంతకం చేసేందుకు మొదటి అంగీకరించిన తమిళనాడు ప్రభుత్వం ఇప్పుడు వైఖరి మార్చుకుందన్నారు. కర్నాటక, హిమాచల్‌ప్రదేశ్ సహా పలు బీజేపీయేతర రాష్ట్రాలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయన్నారు. ఈ పథకంపై ఎంఓయూపై సంతకాలు చేయడానికి మరో 20 రోజులు మాత్రమే గడువు ఉందని చెప్పారు. తమిళనాడు విద్యార్థుల సంక్షేమం పట్ల డీఎంకేకు నిజాయితీ లోపించిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును వారు నాశనం చేస్తున్నారని అన్నారు. ”భాషాపరమైన అవరోధాలు కల్పించడం ఒక్కటే వారి పని. వాళ్లు రాజకీయాలు చేస్తున్నారు. రాద్ధాంతం చేస్తున్నారు. అది అప్రజాస్వామికం, అనాగరికం” అని మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకం అవగాహన ఒప్పందంపై సంతకం చేయాలని, అలా చేస్తే ఎన్ఈపీ 2020ని అమలు చేస్తుందని అన్నారు. ప్రతిగా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని పేర్కొన్నారు.

మిగతా 8లో..

అవసరమైతే ఢిల్లీలో ధర్నా

కెసిఆర్ చెల్లని రూపాయి.. అధికారం పోయిందన్న అక్కసుతోనే కెటిఆర్ విమర్శలు

- పదేళ్లలో అప్పులు తప్ప వాళ్లు చేసిందేమీ లేదు
- పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోష పడుతున్నాయి
- కెసిఆర్‌కు భయపడే కిషన్‌రెడ్డి అఖిలపక్ష భేటీకి రాలేదు
- రాష్ట్రానికి ఆయన ఎక్కువ నిధులు తెచ్చినట్టు నిరూపిస్తే సన్మానం చేస్తాం
- కిషన్‌రెడ్డికి ధైర్యం ఉంటే చర్చకు రావాలి
- కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలూ బిసిలకు టికెట్లిచ్చాయి
- మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్‌చాట్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

స్టేటస్ గురించి కెటిఆర్ మాట్లాడుతున్నారు. అసలు కెటిఆర్ ఎవరు? ఆయన ఎక్కడి నుంచి వచ్చారంటూ సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మాజీ సిఎం కెసిఆర్ చెల్లని రూపాయని, కెటిఆర్ ఓ పిచ్చోడని ఆయన వ్యాఖ్యానించారు. తండ్రి, కొడుకులిద్దరికి బలుపు తప్ప ఏమీ లేదని ఆయన మండిపడ్డారు. అధికారం కోల్పోయిన అక్కసుతోనే కెటిఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరని, భయపడితే క్రైమ్ చేయర ని, అందుకే కెటిఆర్ భయపడనని అంటున్నారని సిఎం రేవంత్ ఆరోపించారు. కెటిఆర్ గురించి మాట్లాడటమే అనవసరమని ఆయన పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సోమవా రం విలేకరులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ము ఖ్యమంత్రి మాట్లాడుతూ తాను రాష్ట్ర ముఖ్యమంత్రినని, కెసిఆర్ ఓడించింది తానేనని, కెసిఆర్‌ను గుండుసున్నా చేసింది తానేనని, కెసిఆర్‌ను బండకేసి కొట్టింది కూడా తానేనని, అడ్డగోలుగా మాట్లాడడంలో కెసిఆర్‌ను మించినవాళ్లు ఎవరున్నారన్నారు. అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కెసిఆర్ అని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల లో అప్పులు, తప్పు లు తప్పా కెసిఆర్ ఏం చేయలేదని సిఎం ఆరోపించారు. అప్పుల విషయంలో కెసిఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని ఆయన దుయ్యబట్టారు. కెసిఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడతామన్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు దుర్మార్గులని, ఇలాంటి వారిని తాను ఎప్పుడూ చూడలేదని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే వారు తీన్మార్ డాన్సులు చేస్తున్నారని, పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోషపడుతున్నాయని ఆయన విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని, ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని ఆయన ప్రశ్నించారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని, జగన్‌ను ప్రగతిభవన్‌కు పిలిచి రాయలసీమ లిఫ్ట్ అనుమతి ఇచ్చింది కెసిఆర్ కాదా అని సిఎం రేవంత్ ప్రశ్నించారు. కెసిఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఎపితో ఈ తలనొప్పులు ఉండకపోయేద న్నారు. ప్రస్తుతం తెలంగాణలో కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని ఆయన అన్నారు. అఖిలపక్ష సమావేశానికి కూడా కిషన్ రెడ్డి రాలేదు కిషన్ రెడ్డి తానే మెట్రో తెచ్చానంటున్నారు. అసలు కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణలో జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోందని, కిషన్ రెడ్డి తెచ్చిన

మిగతా 8లో..

రూ.వేల కోట్ల టీడీఆర్ స్కాంకు సీఎం కుట్ర

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సీఎం రేవంత్ రెడ్డి రూ.వేల కోట్ల టీడీఆర్ కుంభకోణానికి తెరలేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి చుట్టూ ఉన్న నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్ల ఆధ్వర్యంలో ఈ కుట్ర నడుస్తున్నదని తెలిపారు. తక్కువ రేటుకు భూములు కొని ఎక్కువ రేటుకు అమ్మనున్నారని ఆయన విమర్శించారు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే టీడీఆర్‌లపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి బీజేపీకి కోవర్ట్‌గా పని చేస్తున్నారనీ, రాహుల్‌గాంధీ కాంగ్రెస్‌లో కోవర్టులున్నారంటూ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికి ముఖ్యమంత్రికి సంబంధించినవేనని ఎద్దేవా చేశారు. కేంద్ర బడ్జెట్ తర్వాత 11 ప్రతిపాదనలు పట్టుకుని మోదీని కలిసిన రేవంత్ రెడ్డి అసలు ఎజెండా వేరే ఉందనీ, మంత్రి శ్రీధర్ బాబును

బయటికి పంపించి రేవంత్ రెడ్డి పీఎంతో ఏం మాట్లాడారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో

మిగతా 8లో..

ప్రణయ్ హంతకుడికి మరణ శిక్ష

- సిస్మాలజీ బృందం పరీక్షలు
- టన్నెల్‌లోకి బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్ క్యాడవర్ శునకాలు
- మట్టి పడి టీబీఎం యంత్రం ధ్వంసం
- అందులోనే 8 మంది చిక్కుకున్నట్టు అనుమానాలు

- నరికి చంపిన సుభాషశర్మకు ఉరి ఖరారు
- అమృత బాబాయి శ్రవణ్‌కుమార్ సహా ఆరుగురికి యావజ్జీవ కారాగారం
- సంచలన తీర్పు వెలువరించిన నల్లగొండ అదనపు జిల్లా కోర్టు
- శిక్ష తగ్గించాలని నిందితుల వేడుకోలు విచారణ దశలో అమృత తండ్రి, ప్రధాన నిందితుడు మారుతీరావు ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్యకేసులో.. నల్లగొండ రెండో అదనపు జిల్లా కోర్టు, ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం సోమవారం సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ1) 2020లో ఆత్మహత్య చేసుకోగా.. ఏ2 సుభాషశర్మకు మరణ శిక్ష, మిగతా ఆరుగురికి యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తూ.. జడ్జి రోజారమణి తీర్పునిచ్చారు. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. మిర్యాలగూడకు చెందిన తిరునగరు మారుతీరావు కుమార్తె అమృతవర్షిణి, పెరుమాళ్ల ప్రణయ్ తొమ్మిదో తరగతి నుంచి కలిసి చదువుకున్నారు. ఆ స్నేహం ప్రేమగా మారింది. కులాలు వేరుకావడంతో పెద్దలు తమ ప్రేమను అంగీకరించరని గ్రహించి.. వారిద్దరూ 2018 జనవరి 31న హైదరాబాద్ ఆర్యసమాజ్‌లో పెళ్లి చేసుకున్నారు. తన కూతురు అమృత ఒక ఎస్సీ(మాల)ను వివాహం చేసుకోవడాన్ని జీర్ణించుకోలేని మారుతీరావు(ఆర్యవైశ్య సామాజికవర్గం) ఆ పెళ్లిని పెటాకులు చేసేందుకు ప్రయత్నించారు. ఓ దశలో తన కుమార్తెను వదిలేస్తే.. రూ.1.50 కోట్లు ఇస్తానంటూ ప్రణయ్ తల్లిదండ్రులను మభ్యపెట్టారు. అయితే తమకు మారుతీరావు, ఆయన సోదరుడు శ్రవణ్‌కుమార్ నుంచి ముప్పు పొంచి ఉందంటూ ప్రణయ్-అమృత పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పలుమార్లు మారుతీరావుకు కౌన్సెలింగ్ ఇచ్చి, ఆయనలో మార్పు తీసుకొచ్చారు. అంతా ప్రశాంతంగా ఉందని భావిస్తున్న సమయంలో.. ప్రణయ్-అమృత పెళ్లి విందు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీన్ని జీర్ణించుకోలేని మారుతీరావు..

మిగతా 3లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
11-03-2025
2

ప్రజావాణికి 95 ఫిర్యాదులు..

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లు అప్పగింత...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

నూతన సాంకేతిక పరిజ్ఞానం సీఈఐఆర్‌తో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను వెతికి పట్టు కోవడంలో బోధన్ పట్టణ పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు.బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న పది మొబైల్ ఫోన్లు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వెతికి పట్టు కున్నారు.సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో బాధితులకు ఫోన్ లను సీఐ వెంకటనారాయణ అప్పగించారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ పోగొట్టుకున్న తమ ఫోన్లను కనిపెట్టి చాలా సంతోషంగా ఉందన్నారు.మొబైల్ ఫోన్‌ల బాధితులంతా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇళ్ల స్థలాలు కబ్జా చేస్తున్న ఏఎంసీ చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇళ్ల స్థలాలు కబ్జా చేస్తున్నారని పేర్కొంటూ బోధన్ సబ్ కలెక్టర్ కు సుంకిని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.గతంలో పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలను ఏఎంసీ చైర్మన్ కబ్జా చేశారని వివరించారు.ఎకరం స్థలంలో ఉన్న ప్లాట్లను ఆయన కబ్జా చేశారని గ్రామానికి చెందిన పలువురు సబ్ కలెక్టర్ కు వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ సగతురాం,మాజీ ఎంపీటీసీ సాయిలు, సునీల్, నాగేష్, దేవయ్య, సంతోష్, శ్రీకాంత్, దిరాజ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంల్ప రాక

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని గాంధారి మండల కేంద్రం లో నేడు ఎం. ల్. ఏ మదన్ మోహన్ గారూ వస్తున్నట్లు మహా దేవ్ పల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బంజారా సోదరుల సాం స్కృతిక హోలీ (లెంగి)కార్యక్రమం సేవాలాల్ చౌరస్తా ప్రగాణంలో మధ్యాహ్నం 12 గంటలకు ఉంటుందని, ఈ కార్యక్రమనికి బంజారా సోదరులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంని విజయవంతం చేయాలనీ కోరారు.

ఘనంగా శ్రీమాన్ కాళుబాబా, శ్రీ రాంసింగ్ మహారాజ్,గాది ప్రతిష్టపాన మహోత్సవం

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని దుబ్బ తాండా లో సోమవారం మంగళవారం రోజు కాయితీ లాభానా ఆరాధ్య దైవం అయినా శ్రీమాన్ కాళుబాబా, శ్రీ రాంసింగ్ మహారాజ్ గాది ప్రతి ష్టపాన మహోత్సవం ఉంటుందని శ్రీ హరి సింగ్ మహారాజ్ తెలిపారు..ఇట్టి కార్యక్రమనికి వివిధ గ్రామాల నుండి నాయకులు,ప్రజలు భక్తులు తరలివచ్చి కాయ్రక్రమానికి విజయవంతం కోరారు.నేడు జెండా ఆవి ష్కరణ, హోమం, భూమి పూజ నిర్వహించ ను న్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.

ప్రణయ్ హంతకుడికి మరణ శిక్ష

(మొదటి పేజీ తరువాయి)..

కులోన్మాదం, ప్రతీకారంతో రగిలిపోయారు. ప్రణయ్‌ని హత్య చేయించాలని నిర్ణయించుకుని, మిర్యాలగూడకు చెందిన మహమ్మద్ అబ్దుల్ కరీంకు రూ.కోటి సుపారీ ఇచ్చాడు. దాంతో కరీం.. హైదరాబాద్‌లోని మలక్‌పేటకు చెందిన అబ్దుల్‌బారీ, బిహార్‌లోని సమస్తిపూర్ జిల్లా జగత్‌సింగ్‌పూర్ గ్రామానికి చెందిన సుభాషశర్మ, నల్లగొండ పట్టణానికి చెందిన అస్గర్‌అలీ(గుజరాత్ మాజీ హోంమంత్రి హరేన్‌పాండ్య హత్యకేసు నిందితుడు)లతో గ్యాంగ్ ఏర్పాటు చేశాడు. గర్భిణిగా ఉన్న అమృతను ప్రణయ్ 2018 సెప్టెంబరు 14న మిర్యాలగూడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి తీసుకెళ్లిన సమయంలో.. సుభాష్ శర్మ అతణ్ని కత్తితో పొడిచి, చంపాడు. ఈ ఘటనను చూసిన అమృత, ప్రణయ్ తల్లి ప్రేమలత పెద్దపెట్టున కేకలు వేస్తూ.. మూర్ఛపోయారు. ప్రణయ్ తండ్రి బాలస్వామి ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు ప్రారంభించారు. అప్పట్లో ఈ హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

అప్పులు తీసుకొచ్చి బడా కాంట్రాక్టర్లకు పంచుతున్న రేవంత్ సర్కార్

- సీఎంకు పేదల పట్ల ఆలోచన లేదు
- అప్పులు, ఖర్చులపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- కేసీఆర్ పదేళ్లలో 50 లక్షల కోట్ల సంపద సృష్టించారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి బడా కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. 15 నెలల పాలనలో రేవంత్ రెడ్డి సర్కారు రూ. లక్షా 52 వేలకుపైగా అప్పులు చేసిందని ఎండగట్టారు. కానీ పేద ప్రజలకు ఒక్క మంచి పనీ చేయలేదని, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, మరి ఈ డబ్బులన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. అప్పులు, ఖర్చులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ భవన్ లో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ గొప్పగా, ఉన్నతంగా ఉందంటూ జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పదేళ్లలో కేసీఆర్ చాటిచెప్పి పెట్టుబడులను ఆహ్వానిస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రాష్ట్ర పరిస్థితి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగలేదని అబద్దాలు చెబుతున్నారని, ఇలాంటి వ్యక్తి మన రాష్ట్రానికి రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన దురదృష్టకరమని మండిపడ్డారు. దాంతో దేశంలో ఉన్న అన్ని పత్రికలు కూడా తెలంగాణ ఆర్థిక సంక్షోభంలో ఉందని రాశాయని, ఇది చాలా బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం పట్ల, ప్రజల పట్ల రేవంత్ రెడ్డికి గౌరవం లేదని విరుచుకు పడ్డారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కనీసం రూ.500 కోట్లు కూడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టడానికి (మూలధన వ్యయం) ఖర్చు చేయలేకపోతున్నామని, రాష్ట్రానికి రూ.5,500 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం రావడం లేదని అబద్దాలు చెప్పారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రానికి నెలకు రూ. 18 వేల కోట్లు వస్తున్నాయని, రూ.6 వేల కోట్లు ఖర్చవుతున్నాయని, దాదాపు రూ.12 వేల కోట్లు రాష్ట్రానికి మిగులుతున్నాయని వెల్లడించారు. సగటున దాదాపు రూ.3 వేల కోట్లు మూలధన వ్యయంగా ఖర్చు చేస్తున్నారని, కానీ ముఖ్యమంత్రి మాత్రం అందుకు విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాలు ముఖ్యమంత్రికి తెలియదా లేక అవగాహన లేదా..? అన్నది చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకుండా తప్పించుకోవడానికి ముఖ్యమంత్రి దొంగ లెక్కలు చెబుతున్నారని మండిపడ్డారు. తప్పుడు లెక్కలతో సొంత రాష్ట్రాన్ని అవమానిస్తున్న ముఖ్యమంత్రి వైఖరిని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రికి సామాజిక స్పృహ, దృక్పథం లేదని, హామీలు అమలు చేయాలన్న నియ్యత్ లేదని, భవిష్యత్తు పట్ల దూరదృష్టి లేదు, పేదల కడుపునింపాలన్న ఆలోచన లేదని మండిపడ్డారు. 15 నెలల్లో పేదలకు ఒక్క మంచి పనీ చేయలేదని,కానీ బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత పెద్దవాళ్లపై ఉందని, పేద వాళ్లపై లేదని విమర్శించారు. 2023 నవంబరు నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్షా 50 వేల కోట్లు అప్పు చేసిందని, అంటే సగటున నెలకు రూ.10 వేల కోట్లు అప్పు తెస్తున్నారని, మరి ఈ డబ్బులన్నీ ఏం చేస్తున్నట్లని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ. 2500లు ఇవ్వడం లేదు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా పథకం సంపూర్ణంగా అమలు కాలేదు, వరికి బోనస్ బోగస్ అయింది.. ఈ డబ్బులు ఎక్కడికి పోతున్నాయని నిలదీశారు. కాగా, కేసీఆర్ లక్షల కోట్లు అప్పు తీసుకొచ్చారని బద్నాం చేశారు. కేసీఆర్ చేసిన అప్పుకు ప్రతీ పైసాకు లెక్క చెప్తాం. మరి లక్షా 50 వేల కోట్ల అప్పుకు లెక్క చెప్తారా...? పదేళ్లలో కేసీఆర్ కేవలం 4 లక్షల 30 వేల కోట్లు అప్పు తెచ్చారు కానీ అంతకు రెట్టింపు అభివృద్ధి చేశారని, ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ.90 వేల కోట్లు ఖర్చు చేశారు, ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.లక్షా 35 వేల కోట్లు, మిషన్ భగీరథకు - 37 వేల కోట్లు, రుణమాఫీకి - రూ.30 వేల కోట్లు, ఉచిత విద్యుత్తుకు - 36 వేల కోట్లు, రైతు బంధుకు - 73 వేల కోట్లు, రైతు బీమాకు - 6800 కోట్లు, విద్యుత్తు రంగంపై -లక్షా 38 వేల కోట్లు, ఆరోగ్య రంగంపై - 61 వేల కోట్లు, సంక్షేమ రంగంపై రూ.2 లక్షల 83 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అప్పు రూ.4 లక్షల కోట్లు అయితే.. సృష్టించిన సంపద 50 లక్షల కోట్లు అని వివరించారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మాల మహానాడు జిల్లా కార్యాలయంలో సావిత్రి భాయి పూలె వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూనేలో మొట్ట మొదటి బాలికల పాఠశాల ప్రారంభించిన ఘనత పూలె దంపతులకె దక్కుతుంది అని అన్నారు. స్త్రీ ల విద్యభివృద్ధికి కృషి చేసిన మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసిందన్నారు. విద్యను బోధించేందుకు వీదులగుండా వెళ్తుంటే బ్రాహ్మణ సమాజం స్త్రీలకు విద్య బోదించవద్దని పేడ నీళ్లు ఆమె పైన పోసినప్పటికీ పట్టువదలని దీక్షతో భుజనా ఒక సంచి వేసుకొని అందులో ఒక చీర పెట్టుకొని వెళ్లి మరీ స్త్రీ లకు విద్య నందించిన మహానుభావురాలు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరడి లక్ష్మణ్ పాల్గొన్నారు. నగర అధ్యక్షుడు సక్కి చంద్ర శేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, జిల్లా ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్, జిల్లా అధికార ప్రతినిధి టీ. ఎన్. రమేష్, తాటి రాజు, సంతోష్, సునీత, లావణ్య, మంజుల, పుష్ప, గంగవ్వ, రమ్య, విమల తదితరులు పాల్గొన్నారు.

గండివేట్ లో విద్యార్థులకు ప్రోత్సహం

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలం లోని గండివేట్ గ్రామము లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న 27 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య ప్యాడ్లు, పెన్నులను యం. ఇ. ఓ.శ్రీహరి ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యక్షతన పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు సమయపాలన పాటిస్తూ ప్రతి సబ్జెక్ట్ పై పట్టుదలతో పరీక్షకు సిద్ధం కావాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఎదగడానికి పదవ తరగతి తెలుగు మెట్టని వివరించారు. విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలని ఎం.ఈ.ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

టైమ్స్ అఫ్ వార్త - సదాశివనగర్

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా గిరిజన నాయకులు సురేందర్ రాథోడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆర్డీఓ ప్రభాకర్ ను కలసి సేవాలాల్ జయంతి నిర్వహణ కోసం గిరిజన నాయకులతో చర్చించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఈ నెల 18వ తేదీన లింగంపేట్ మండలంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గిరిజన నాయకులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునీచ్చారు. కార్యక్రమంలో వినోద్ నాయక్, లింభేష్ నాయక్, గోవింద్, పరశురామ్ నాయక్ తదితరులున్నారు.

అక్రమనియామకాలు రద్దు చేయాలి

వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీలో వివిధ సబ్జెక్టు విభాగాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు అక్రమ పద్ధతులు జరిగినాయి వెంటనే ఆ నియమకాన్ని రద్దుచేసి మరల నోటిఫికేషన్ విడుదల చేసి నియమ నిబంధనలు పరంగా నియామకం చేపట్టాల్సిందిగా పిడిఎస్యు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీ ఉపకులపతి చాంబర్ ముందు ధర్నా నిర్వహించి వీసీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, డాక్టర్ కర్క గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షులు శివ మాట్లాడుతూ.., ఫిబ్రవరి 24, 2025 తేదీన తెలుగు, ఇంగ్లీష్, ఫార్మా సిటికల్ కెమిస్ట్రీ, సోషల్ వర్క్ డిపార్ట్మెంట్లో గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు నోటిఫికేషన్ యూనివర్సిటీ రిజిస్ట్రర్ ద్వారా విడుదల చేశారన్నారు. కానీ ఈ నోటిఫికేషన్ వారి డిపార్ట్మెంట్ నోటీసు బోర్డు మీద తప్ప పత్రిక ప్రకటన ఇవ్వకుండా గోప్యంగా ఉంచడం దుర్మార్గమన్నారు. పాఠశాల స్థాయిలో కూడా ఎటువంటి చిన్న నియామకం జరిగిన పత్రిక ప్రకటన ఇవ్వడం జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ రిక్రూమెంట్ జరుగుతున్న విషయం ఎవరికీ తెలియకుండా తమకు కావలసిన వారికి మాత్రమే ఇచ్చే విధంగా దొంగ చాటున నియామకం చేపట్టడం సిగ్గుచేటన్నారు. వెంటనే ఇట్టి నియమకం రద్దుచేసి మరల నోటిఫికేషన్ విడుదల చేసి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసి నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు అందే విధంగా భర్తీ చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు తెలంగాణ యూనివర్సిటీ వీసీ, రిజిస్టర్లు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ యూనివర్సిటీ అవినీతి అక్రమాలకు నిలయాలుగా మారిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అకాడమిక్ వాతావరణాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చరణ్, రాజు, యూనివర్సిటీ కో కన్వీనర్ సంజయ్, చందు, నవీన్, యూనివర్సిటీ నాయకులు అజయ్, రాజేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 11-03-2025
3

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఉద్యోగ నియామకాలను చేపట్టాలి

ఆర్మూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్/ఆర్మూర్

ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తరువాతనే అన్ని ఉద్యోగ నియామకాలను చేపట్టాలని ఎమ్మార్పో కార్యాలయం ముందు రిలే దీక్షలు, నిరసన కార్యక్రమాలు సోమవారం ప్రారంభించారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి మైలారం బాలు మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట భద్దత కల్పించకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలను విడుదల చేయడం ఆపాలని, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చినటువంటి హామీ ప్రకారం అన్ని నియామకాల్లో వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా మాదిగ నిరుద్యోగులు వర్గీకరణ లేక నష్టపోయారని అన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలను ఎస్సీ వర్గీకరణ అమలు పరచకుండా ఫలితాలను విడుదల చేయడం వల్ల మాదిగలకు నిరుద్యోగులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించి గ్రూప్స్ ఉద్యోగాలలో మాదిగలకు న్యాయం డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి మాదిగల మీద కపట ప్రేమ ఆపి తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్ట భద్దత తెచ్చి మాదిగల పట్ల నిజమైన ప్రేమను చూపాలని చమత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్యామ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మైలారం రాము మాదిగ, మాదిగ మహాసేన సంఘం ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షులు పొన్నాల చంద్ర శేఖర్ (ఎమ్మార్పీఎస్ సీనియర్), ప్రధాన కార్యదర్శి బొడ్డు గోపి,జిల్లా అధ్యక్షుడు గంగాని స్వామి, ఏంఎస్పి సుద్దపల్లి మార్కు, నాగం ప్రదీప్, మండల ప్రధాన కార్యదర్శి నుతూపల్లి సంతోష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంకెపల్లి విప్లవ్,ఎడపల్లి సంతోష్, మచ్చర్ల సునీల్,తరుణ్, బన్నీ, అజయ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి భాయి పూలే కి ఘన నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే 194 వ వర్ధంతిని మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల సీతంపేట నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సుచేత అధ్యక్షత వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే గురించి ఆమె చేసిన సేవ గురించి సవివరంగా వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు సుచేత మాట్లాడుతూ మహిళలు ఇప్పుడు అన్నిరంగాలలో ఎదుగుతున్నారంటే మూలకారణం సావిత్రి భాయి పూలే మూలకారణం ఇప్పటి బాలికలు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని వివరించారు.ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు టి.సహదేవ్ ఆధ్వర్యంలోఉపాధ్యాయు రాలు జి.నాగలక్ష్మి పర్యవేక్షణలో జరిగింది.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం నాగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య తిథిగా హాజరై తమ చేతులమీదుగా భూమిపూజ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు . ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి నాయకులు అంజిరెడ్డి, మోహన్ నాయక్, నార్ల సురేష్ , గ్రామ మాజీ సర్పంచ్ రాచప్ప, దేశాయ్ పెట్ శ్రావణ్ , అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉన్నారు.

నాగులవంచ గ్రామపంచాయతీ పన్నుల వసూలు తీరును పరిశీలించిన డివిజనల్ పంచాయతీ అధికారి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామపంచాయతీ పన్నుల వసూలు తీరును పరిశీలించిన డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు. మండల పరిధిలోని నాగులవంచగ్రామ పంచాయతీ పంచాయతీని జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించడంతోపాటు పన్నులు వసూలు సంబంధించి ఎంత వసూలు చేశారు.ఎంత వసూలు చేయవలసి ఉన్నది. ఎలా వసూలు చేస్తున్నారు, మొదలగు విషయాలను గ్రామ కార్యదర్శి బి చిరంజీవిని అడిగి తెలుసుకొని కొన్ని సూచనలు చేసినారు. అదేవిధంగా గ్రామపంచాయతీ రిజిస్టర్లు ,రికార్డులు నిర్వహించుతున్న తీరును చూసి గ్రామ కార్యదర్శి బి చిరంజీవిని మరియు గ్రామ పంచాయతీ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి పర్వీన్ కైసర్, పంచాయతీ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయాన్ని త్వరగా ఏర్పాటు చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో నవోదయ విద్యాలయాన్ని తొందరగా ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని పి.డి.ఎస్.యూ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. నిజామాబాద్ జిల్లాలో నవోదయ విద్యాలయం మంజూరైనా ఇప్పటివరకు స్థల సేకరణ పూర్తి చేయలేదని, కాంగ్రెస్ బీజేపీ పార్టీలు నవోదయ విద్యాలయం పై రాజకీయం చేస్తూ ఓపెన్ చేయకుండా అడ్డుకుంటున్నారని,గ్రామీణ పేద విద్యార్థులకి అందుబాటులోకి వచ్చే స్కూల్స్ ను అడ్డుకోవటన్ని పిడిఎస్ యూ గా ఖండిస్తున్నామన్నారు. ఎటువంటి తగాదాలు లేని ప్రభుత్వ భూమిని వెంటనే ఎంపిక చేయాలని, ప్రభుత్వ భూమిని ఎంపిక చేసే వరకు రెంటు బిల్డింగ్ లో క్లాసులు ప్రారంభించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఎంపీ అరవింద్ ఈ విద్యా సంవత్సరమే క్లాసులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కల్వర్టులను పరిశీలించిన సబ్ కలెక్టర్..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని కల్వర్టులను సబ్ కలెక్టర్ వికాస్ మహతో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణతో కలిసి సోమవారం పరిశీలించారు.పట్టణంలోని పలు కాలనీలలో నిర్మించనున్న కల్వర్టుల స్థల పరిశీలన చేశారు.మున్సిపల్ డి.ఇ యోగేష్,మున్సిపల్ ఏఈ శ్రీనివాస్ ఉన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్ విధానాన్ని తీసుకురావాలి

- సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ద్వారా పారిశుధ్యం, వాటర్ సెక్షన్ లో విధులు నిర్వహించాలి
- బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్ ల మాదిరిగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇంజనీరింగ్ సెక్షన్ లో వాటర్ సప్లై, ఫిల్టర్ బెడ్స్, స్ట్రీట్ లైట్స్, గార్డెన్స్, శానిటేషన్ విభాగంలో డ్రైవర్స్,శానిటేషన్ జవాన్లు, స్వీపర్స్, డ్రైనేజ్ క్లీనింగ్, వర్క్ ఇన్స్పెక్టర్స్,సూపర్ వైజర్స్, బిల్ కలెక్టర్స్, కార్పొరేషన్ కార్యాలయం సిబ్బంది ఔట్ సోర్సింగ్ కార్మికుల సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లకు ఇవ్వడం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ కు సంవత్సరానికి 25 లక్షల రూపాయల ఆదాయాన్ని కాపాడాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ను కలిసి నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో హైదరాబాద్ కు చెందిన కాంట్రాక్టర్లకు పనులు ఇవ్వడం వల్ల సంవత్సరానికి రూ.25 లక్షల రూపాయల ఆదాయం పొందుతున్నారని, అదేవిధంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 434 మంది 14 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల ద్వారా ఎలాంటి కమిషన్, లాభాపేక్ష లేకుండా పని చేస్తున్నారని, దీంతో మున్సిపల్ కార్పొరేషన్ కు సంవత్సరానికి రూ: 15,10,320 అక్షరాల పదిహేను లక్షల పది వేల మూడు వందల ఇరవై రూపాయల ఆదాయం మున్సిపల్ కార్పొరేషన్ కు లబ్ధి చేకురుతుందన్నారు. మిగిలిన దాదాపు 709 మంది కార్మికులు హైదరాబాద్ కు చెందిన కార్తికేయ సెక్యూరిటీ ఏజెన్సీ, కెఎన్ఆర్ మ్యాన్ పవర్ సర్వీస్, శ్రీ బాలాజీ సర్వీస్ ఏజెన్సీ కాంట్రాక్టర్లు టెండర్ల ద్వారా నెలకు రెండు లక్షల రూపాయల 24,23,760 కమిషన్ పొందుతున్నారు. కావున ఖమ్మం, వరంగల్ మాదిరిగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో హైదరాబాద్ కాంట్రాక్ట్ ను రద్దు చేసి 709 కార్మికులను సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లను ఏర్పాటు చేసి నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంవత్సరానికి 25,23,760 రూపాయలను ఆదాయం ద్వారా కార్పొరేషన్ అభివృద్ధి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి మేకల రాజేందర్, వాటర్ సెక్షన్ యూనియన్ అధ్యక్షకార్యదర్శి కె. రాహుల్, ఎ. హరిష్, జిల్లా నాయకులు ఆర్. మురళి, నగర కమిటి నాయకులు జె. విశ్వనాథ్, కె. సహదేవ్ పాల్గొన్నారు.

భద్రతా చర్యలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలు జరగవు : బోధన్ డిఈఈ ముక్తార్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రజలు ఇండ్ల వద్ద, వ్యవసాయ పంటపోలాల్లో భద్రతా చర్యలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలు జరగవని, విద్యుత్ ప్రమాదాల పట్ల పాటించాల్సిన జాగ్రత్తలు తెలియజేయడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే తమ శాఖ అధికారులు, ఉద్యోగులతో పొలంబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బోధన్ డిఈఈ ముక్తార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఠాణాకలాన్ లో పొలంబాట కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి వారికీ పలు సూచనలు చేశారు. విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోందని భద్రత చర్యల్లో నిర్లక్ష్యం,అవగాహన లోపం తోనే ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయని పేర్కొన్నారు. గృహాల్లో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం, నాసిర కమైన పరికరాలు వాడడం రైతులు వ్యవసాయ మోటార్ల స్టార్టర్ల వద్ద భద్రతా ప్రమాణాలు(ఎర్తింగ్) పాటించక పోవడం వంటి కారణాలతోనే ప్రమాదాలు జరుగుతు న్నాయని తెలిపారు.వీటి నివారణకు చేపట్టిన రైతు పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు. వేలాడుతున్న విద్యుత్ తీగలు, ఒరిగిపోయిన స్తంభాలను మారుస్తున్నామని, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఏమైనా సమస్యలుంటే పరిష్కరిస్తు న్నామని వివరించారు. ట్రాన్స్ ఫార్మర్లపై టోల్ ఫ్రీ నంబర్ 1912 రాయిస్తున్నామని,ా ంతులకు ఏమైనా సమస్యలుంటే తమకు తెలియజేయాలని సూచించారు.రైతులు తమ బోర్ మోటార్లకు కెపాసిటర్లను ఏర్పాటు చేసుకొంటే విద్యుత్ సమస్యలు రావని అన్నారు. విద్యుత్ సమస్యలు రైతులు తామే పరిష్కరించు కోకుండా తమ సిబ్బందికి తెలియజే యాలనీ అన్నారు. అలాగే తక్కువ సామర్థ్యం ఉన్న ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో ఎక్కువసామర్థ్యం ఉన్న ట్రాన్స్ఫార్మర్లను బిగించారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ ప్రభాకర్, ఏఈ కిషోర్ రెడ్డి, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్, లైన్ ఇన్స్పెక్టర్ అహ్మద్ పాషా , లైన్మెన్లు గంగయ్య, గజానంద్,అశోక్, శంకర్ రెడ్డి,పవన్,రైతులు తదితరులున్నారు.

"నిజామాబాద్ జిల్లాకు కొత్త పోలీస్ బాస్"

- లా అండ్ ఆర్డర్ పరిరక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదు
- మహిళా భద్రతకు పెద్దపీట, ప్రజల రక్షణ కోసం నిరంతర కృషి
- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పోతరాజు సాయి చైతన్య
- అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా పోలీస్ బాస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

శాంతి భద్రతల పరిరక్షణ కోసం అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ఆ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడే ప్రసక్తే లేదని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పోతరాజు సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా పోతరాజు సాయి చైతన్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీపీ సాయి చైతన్య మాట్లాడుతూ తనకు నిజామాబాద్ సీపీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, లా అండ్ ఆర్డర్ పరిరక్షణలో రాజీపడేదే లేదని అన్నారు. ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. మహిళా భద్రతకు కూడా పెద్ద పీట వేస్తామని పేర్కొన్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, అర్బన్, రురల్ అని తేడా లేకుండా అమాయకులు మోసపోతున్నారని, సైబర్ నేరాల నివారణకు పోలీస్ శాఖ తరపున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. యువత డ్రగ్స్, ఆన్ లైన్ బెట్టింగ్ కు వ్యసనపరులపై బంగారు జీవితాలను నాశనం డ్రగ్స్, బెట్టింగ్ కట్టడికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని వెల్లడించారు. ప్రజల సేవలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని విజ్ఞప్తి చేసారు.కాగా.2016 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారిహాయి చైతన్య ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) బెనారస్ లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ను అభ్యసించారు. ప్రస్తుతం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా విధులు నిర్వహిస్తూ నిజామాబాద్ సీపీగా ఇటీవల బదిలీ అయ్యారు.గతంలో కటారం, ములుగు ఏఎస్పీగా, వరంగల్ కమిషనరేట్ లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ అదనపు డీసీపీగా, హైదరాబాద్ కమిషనరేట్ సౌత్ జోన్ డీసీపీగా పని చేశారు. ములుగు ఏఎస్పీగా ఉన్నప్పుడు తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు.రాష్ట్రహోప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిజామాబాద్‌హాొతనహాపోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

ఎడపల్లిలో సావిత్రిబాయి పూలే వర్ధంతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఎడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దల్లా సురేష్ మాదిగ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దల్లా సురేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దల్లా సురేష్ మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లా నాయిగావ్ అనే గ్రామంలో 1931 జనవరి 3న జన్మించారని భర్త జ్యోతిరావు పూలే సహకారంతో చదువుకొని సమాజంలోని మహిళలందకి కూడా చదువు నేర్పించిన ఘనత మహాత్మ సావిత్రి భాయి పూలే కి చెందుతుందన్నారు. దేశంలో చదువు నిరాకరించిన సమయంలో చదువుకోవడమే కాకుండా ఎస్సీ,ఎస్టీ, బీసీల అందరికీ విద్యను అందించిన ఘనత మహాత్మ పూలే దంపతులదని అదే అనిఅన్నారు.చదువుతోపాటు మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడి మహిళలను చైతన్యం చేసిన ఘనత సావిత్రిబాయి పూలే దక్కుతుందని అన్నారు.మహాత్మ జ్యోతిభా పూలే జయంతి పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరపాలని అలాగే సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కర్రోళ్ల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుడ్డ పోశెట్టి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు బండార్ హబీబ్, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు జొగ్గరి నరేందర్, ఎడపల్లి మండల ఎంఆర్పీఎస్ నాయకులు పులి అభినయ్, సాయిచిరు, డల్లా సాయిలు, సంగెం సంజీవ్, బొప్పురం భాస్కర్,ఎర్రోళ్ల సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-03-2025)MA_times of varha main (13-2).qxd 3/11/2025 5:54 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
11-03-2025
4

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం నాగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ...అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లుమంజూరు కావడం జరిగింది. ఏటువంటి పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుంది. మన గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఇండ్లు లేని నిరుపేదలు దరఖాస్తు పెట్టుకున్నారు, 79 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 5లక్షలరూపాయలు మంజూరు చేస్తాము.ఈ 5 లక్షల రూపాయలు ఇంటి ఆడబిడ్డ పేరుతో పూర్తిగా ఎటువంటి టాక్సులు లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఎకౌంటులోకి జమ చేయడం జరుగుతుంది. ఒక్కొక్క ఇంటికి రూ. 5 లక్షల నిధులను నాలుగు విడతలుగా విడుదల అవుతాయని, బేస్మెంట్ లెవెల్ వరకు రూ.1 లక్ష, లెంటెల్ వరకు రూ. 1 లక్ష ,స్లాబ్ పూర్తి అయిన తరువాత రూ.2 లక్షలు, ఇళ్ళు మొత్తం పూర్తి నిర్మాణం, రంగులు, బాత్ రూమ్, టాయిలెట్ నిర్మాణం పూర్తి అయిన తరువాత చివరి విడత రూ.1 లక్ష లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా విడుదల చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ,ఇతర అధికారులు, బాన్సువాడ మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

బీసీ ఉద్యమంలో మహిళలు భాగస్వాములు కావాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బీసీ రాజ్యాధికార సాధనలో మహిళలు ముఖ్య భూమిక పోషించాలని, బీసీ ఉద్యమంలో మహిళ మేధావులు పాల్గొని, బీసీ రాజ్యాధికార సాధనలో భాగస్వాములు కావాలని బీసీ సమాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుతోట పద్మాదేవి పిలుపునిచ్చారు. బీసీ సమాజ్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితోనే మహిళ సాధికారత సాధిద్దామని పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయిని, రచయిత్రి అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్య అని, కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని కొనియాడారు. ఆధునిక విద్య తోనే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యకి వ్యతిరేకంగా, శూద్రుల అతిశత్రుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు భావించారని తెలిపారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, సమిష్టిగా పోరాటం చేసిందన్నారు. ఆధునిక భారత దేశంలో ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి, సావిత్రిబాయి పూలే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు ఈనవంక నాగలక్ష్మి, బూర్ల జ్యోతి, పొడేటి సంగీత, శ్రీరామోజు సాంబలక్ష్మి, రాపాక సారిక, కుమ్మరి రజిని, బొంపల్లి సునీత, సముద్రాల కవిత, చొప్పరి కవిత, శ్రీదేవి, రోడ్డ స్వర్ణలత లు పాల్గొన్నారు.

బోర్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు రూ.11వేల విరాళం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ మండలం బోర్లం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన 2007-2008 బ్యాచ్ విద్యార్థులు సోమవారం బోర్లం ఉన్నత పాఠశాలకు వెళ్లి రూ.11,000లను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు విరాళం ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముమ్మాయి లక్ష్మణ్, సయ్యద్ అబ్దుల్ రజాక్ ,గౌతమ్, సాయిబాబా గౌడ్,హఫీస్, అజిత్, సంజీవులు, నారాయణమూర్తి, కళ్యాణ్ రెడ్డి, అశోక్, సాయిలు, దత్తు, దశరథ్,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో మూడు ఇండ్లలో చోరీ చేసిన దుండగులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీలో సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు ఇంటితోపాటు మరో రెండు ఇండ్లలో ఆదివారం అర్ధరాత్రి చోరీ చేసినట్లు స్థానికులు తెలిపారు. ఇళ్లలో ఇంటి తాళాలను పగలగొట్టి దొంగలు యతెచ్చాగా దొంగతనాలు చేయడం పట్ల కాలనీ వాసులు భయాందోళనకుగురవుతున్నారు. సంబంధితపోలీసులుదొంగతనలు జరగకుండా గస్తీ నిర్వహించేలాచర్యలుచేపట్టాలనికాలనీవాసులు కోరుతున్నారు.

బోర్ల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం ప్రాథమిక పాఠశాలలో భారతదేశమహిళాఉపాధ్యాయురాలు సావిత్రి భాయి ఫూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోపి మాట్లాడుతూ సంఘం సంస్కర్త, కవి, భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, బాలికల విద్య కోసం అనేక పాఠశాలలు ఏర్పాటు ఏర్పాటు చేసి విద్యను బోదించిన చదువుల తల్లి , మహిళల హక్కు కోసం భర్త సహకారంతోసామాజికఉద్యమాలు చేసి, వితంతువులకు పునర్వీవహం చేయడం, కుల అసమానతల, అంటరానితనం పై పోరాటం చేసిందని ఆమెను ఆదర్శ గాతీ సుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయ్యాల సంతోష్, చైతన్య విద్యార్థులు, పాల్గొన్నారు.

నూతన రామగుండం సిపి గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝూ, ఐపిఎస్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా అంబర్ కిషోర్ ఝూ ఐపీఎస్, డిఐజి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టెందుకు పోలీస్ కమిషనరేట్ చేరుకున్న ఆయన ముందుగా పోలీస్ వందన స్వీకరించి, అనంతరం కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్, పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్, కమిషనర్ చెందిన పోలీస్ ఉన్నత అధికారులు, ఇతర పోలీసు అధికారులు నూతన కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలు అందజేసి, అభినందనలు తెలిపారు. అనంతరం నూతన సిపి అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ, కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటలు పని చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికి, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. నూతన టెక్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తామని, ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కుమాదం మోపుతామని తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల ప్రజల సహకారంతో ముందుకు వెళ్తామని పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తూ, చట్టపరిధిలో కామన్ మ్యాన్ కు న్యాయం జరిగేలా చూస్తామని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటులో ఉన్న డీసీపీ లతో పాటు తనను సైతం నేరుగా కలవచ్చునని, వారికి అండగా ఉంటానని తెలిపారు. 2009 ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన అంబర్ కిషోర్ ఝూ 2011లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏఎస్పీగా, 2012లో వరంగల్ ఓఎస్డిగా అదనపు ఎస్పీ గా పని చేయడం తోపాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం భద్రాది కొత్తగూడెం జిల్లా తొలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపి గాను, ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీస్ లో విధులు నిర్వహించారు. అనంతరం వరంగల్ సిపి గా పనిచేసి, ప్రస్తుతం రామగుండం పోలీస్ కమిషనర్ గా నియమించబడ్డారు.ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ సి రాజు, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్, పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్, పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ ఏసీపీ లు, ఇన్స్పెక్టర్లు, ఏఆర్ ఏసీపీ లు,చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బిసిటియు డైరీని ఆవిష్కరించిన జిల్లా జడ్జి కుంచాల సునితా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా జడ్జి కుంచాల సునితా తన చాంబర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం డైరీని ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె బిసి ఉపాధ్యాయ సంఘం చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో బిసిటియు జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షుడు ఎ.మోహన్,గౌరవ అధ్యక్షుడు కైరంకొండ బాబు, బిసిటియు మహిళా అధ్యక్షురాలు నునుగొండ విజయలక్ష్మి, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

బోర్లం బారాస ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ:

సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలవేసి బోర్లం బిఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతి కొరకు పాటుపడ్డారో, మహిళల విద్య కోసం, హక్కుల కోసం పోరాడిన విధానాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోర్లం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

బాన్సువాడ బారాసా ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ బారాస పార్టీ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పుల్లే వర్ధంతి సందర్భంగా సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ జుబ్బేర్ మాట్లాడుతూ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రిగా నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సాయిత్రి బాయి ఫూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు.రిజర్వేషన్ల కోసం,సామాజిక న్యాయం కోసం,మహిళలకు విద్యా వకాశాల కోసం విశేషంగా కృషి చేయడంతో పాటు,కుల,మత భేదాలకు సమాజాన్ని ప్రేమించిన గొప్ప వ్యక్తి ఆమె అని అన్నారు.నిర్బంధాల మధ్య మహిళలకు విద్య అందించాలని సావిత్రి బాయి తపించి సొంత వనరులతో విద్యాలయాలు స్థాపించారు అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో కేసీఆర్ రాష్ట్రంలో వెయ్యి పైగా గురుకులాలను స్థాపించారు. బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించారు అని తెలిపారు.మహిళా చైతన్య దీప్తి, సావిత్రి బాయి ఉద్యమ స్ఫూర్తి అందరికీ ఆదర్శ ప్రాయం అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో మోచి గణేష్.ఎర్రవట్టి సాయిబాబా.శివ కుమార్ సూరి.సంజయ్యాదవ్.గోపాల్. మౌలా. పాల్గొన్నారు.

అల్లాపూర్ గ్రామం మాల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని పిట్లం మండలం అల్లాపూర్ గ్రామం మాల సంఘం కమిటీని సోమవారం బాన్సువాడ డివిజన్ మాల సంఘం తెలంగాణ ప్రధాన కార్యదర్శి పోతురాజు రాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు గైని పోచయ్య ,ఉపాధ్యక్షులు...గైని రాములు,జనరల్సెక్రెటరీ..పోతురాజు రాజు,జాయింట్ సెక్రెటరీ..గైని సాయిరాం, కోశాధికారి. .గైని శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు..గైని నాగయ్య, క్యాషియర్.గైనిహన్మండ్లు,యువజన విభాగం అధ్యక్షులు. .గైని సతీష్, సోషల్ మీడియా.గైని శ్రీకాంత్,సలహాదారులు.గైనిలింగం,గైని అంబయ్య, గైనిరాములు, గైనిసాయిలు,సభ్యులు..గైని వంశీ,గైని సాయిరాం ,గైని సాయిలు, గైని గంగారం,గైని వినోద్, గైని రాములు,గైని సాయిలు,గైని రాకేష్ ,గైని సాయిలు,గైని అశోక,గైని గంగారాం,గైని సంజీవులు,గైని శంకర్గైని,బస్వంత్,గైని రాములు,గైని చిన్న గంగారంలను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నట్లు సోమవారం ఒక ప్రకటన పేర్కొన్నారు.

TIMES OF VARTHA (11-03-2025)MA_times of varha main (13-2).qxd 3/11/2025 5:54 AM Page 5

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 11-03-2025
5

ఎండిన వరి చేను.. ఆత్మహత్య శరణ్యం అంటున్నారైతు!

మూడు ఎకరాలు మొత్తం ఎండిందని బోరుమని ఏడ్చిన రైతు

ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని సోడ శ్రీను ఆవేదన

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం చింతల కుంట తండాకి చెందిన సోడ శ్రీను అనే రైతు తను సాగు చేసిన వరి చేను ఎండిపోవడంతో గొర్రెల కాపరి పాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు ఎకరాలలో వరి సాగు చేసుకోగా గోదావరి జలాలు ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా పూర్తి స్థాయిలో నీరు అందక మూడు ఎకరాలు ఎండిపో యింది అని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి బోర్లు వేసినా కూడా ఫలితం లేకుండా పోయింది అని ఎస్సారెస్పీ కాలువ వస్తుందని రెండు ఎకరాలు వరి పంట సాగు కోసం దాదాపు 80 వేల రూపాయలు అప్పు తెచ్చి సాగు చేసామని చేసిన కష్టం కూడా మట్టి పాలు అయిందని తెలిపారు.ఎండిన వరి పంట చేనును చూసి రైతు శ్రీను గుండెలు పగిలేలాగా ఏడవసాగారు. మేము పేద రైతు అని అప్పు తెచ్చి వరి సాగు చేసామని వరి చేను ఎండిపోవడంతో మాకు ఆత్మహత్య శరణ్యం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు,ప్రభుత్వం స్పందించి మాకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సోడా శ్రీను ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీకృష్ణ మల్లన్న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కృష్ణ మల్లన్న మందిరంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సోమవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి.ఈ కార్యక్రమంలో వర్ని మండల ప్రజాప్రతినిధులు,నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కు సిఐటియు వినతిపత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంగన్వాడి ఉద్యోగుల స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ గత పది నెలలుగా అంగన్వాడి సెంటర్ కిరాయిలు, కూరగాయల బిల్లులు ఇవ్వకపోవడంతో అంగన్వాడి ఉద్యోగుల పైన వేతనాల నుంచి ఖర్చులు పెట్టుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని, అదేవిధంగా బోధన్ ప్రాజెక్టులో, ఇతర కొన్ని ప్రాజెక్టులు నాలుగు సంవత్సరాల నుంచి వంట గ్యాస్ బిల్లులు పోవటంతో అంగన్వాడీ ఉద్యోగులు వేతనాల నుంచి వంట గ్యాస్ ను తెచ్చుకుంటున్నారన్నారు. అంగన్వాడీ ఉద్యోగులపైన విపరీతమైన పని భారం పెరుగుతుందని గత అనేక సంవత్సరాలుగా ఇచ్చేటటువంటి ఇంక్రిమెంట్లు, ఇన్చార్జ్ అలవెన్సులు, సెంటర్ మెయింటెనెన్స్ ఖర్చులు కూడా చెల్లించటం లేదని సెంటర్ మెయింటెనెన్స్ ఖర్చులు కూడా ఇవ్వటం లేదని ఆయన అన్నారు. అదేవిధంగా అనేక సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నఆయా పోస్టులను టీచర్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఉద్యోగులపై పని భారం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ, నాయకులు, వాణి, రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

నేరాల నియంత్రణకే సీసీ కెమెరాల ఏర్పాటు..

ఒక్క సీసీ కెమెరా ఒంద మంది పోలీస్ లతో సమానం..

బాలానగర్ సీఐ నర్సింహా రాజు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

నేరాల నియంత్రణకే సీసీ కెమెరా లను ఏర్పాటు చేస్తున్నట్లు బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. సోమవారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మస్జీద్-ఏ-మహమ్మదీయ, గౌతమ్ నగర్ లో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలతోపాటు కమాండ్ కంట్రోల్ రూమ్ లో మజీద్ ఆవరణలో ఎస్ఐ రాంనారాయణ్ తోకలిసి సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని, లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకమని, ఒక్క సీసీ కెమెరా ఒంద మంది పోలీస్ లతో సమానం, సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా చాలావరకు నేరాలు తగ్గుతున్నాయన్నారు. దొంగతనాలు చేసేవాళ్లు కూడా భయపడుతారన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా ఉంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన మస్జీద్-ఏ-మహమ్మదీయ పేదలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మజీద్ పెద్దలు మాకసూద్, సయ్యద్ గౌస్, అజ్మీర్, ముజీబ్, అజీమ్, నజీర్ ఖాన్, కైసర్, ఫిరోజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు...

జిల్లా పాలనాధికారిని కలిసిన పోలీస్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పి. సాయి చైతన్య సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూత న సీ.పీని కలెక్టర్ స్వాగతిస్తూ, అభినందనలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్, సీ.పీ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నూడా చైర్మన్ కేశ వేణు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్ లో గల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు తోపాటు సీనియర్ నాయకులు రత్నాకర్, శివ చరణ్, ఆర్. బాలకిషన్, అబ్దుల్ ఎజాజ్, కరీముద్దీన్, ఖుద్దుస్, కార్పొరేటర్, సోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలె ఆశయాలు సాధిద్దాం

తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సంఘ సంస్కర్త.సావిత్రి భాయి పూలె వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి మండలకేంద్రంలో సావిత్రి భాయి పూలె విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం లోని అన్ని వర్గాల మహిళలందరు విద్య నాభ్యాసించాలని తలంపుతో పాఠశాలను ఏర్పాటు చేసి న తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిభాయి పూలె అన్నారు వారి యొక్క త్యాగాలను భవిష్యత్ తరాలకు అందచేయాల్సిన భాద్యత మనందరి భాద్యత అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు గుండాగానీ రాములు గౌడ్. మాజీ ప్రజా ప్రతినిధులు. నరేష్ నాయక్. మాన్సింగ్ నాయక్. యాకు నాయక్. గోపగాని శ్రీనివాస్. మాజీ గ్రంధాలయ చైర్మన్ గోపగాని రమేష్. నాగమల్లు. మల్లేష్. సాయి కిరణ్. వెంకటేష్. గోపగాని వెంకన్న,, కడారి దాసు తదితరులు పాల్గొన్నారు

విజయ్ శాంతినీ కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం ప్రవణ్ నేత

తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయ్ శాంతి నీ ఖరారు చేయడంతో ఈరోజు వారు నామినేషన్ పత్రాలను సమర్పించడం కోసం శాసన సభ లో రావడం సందర్భంగా వారికి మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ మర్యాద పూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు అయినటువంటి విజయ్ శాంతి కి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఖరారు చేయడంతో ఒక మహిళను శాసన మండలి కి ఎన్నిక చేయడం ద్వారా మహిళల గౌరవం మరింత ఎక్కువగా ఉన్నత స్థానంలో నిలబెట్టినందుకు అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేశారు.

అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు

ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్రావు ఓపెనింగ్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలం అన్నారంలో అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అండెం వెంకటరెడ్డి - రజిత గార్లు గ్రామం లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం(14 లక్షలు)ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి 8లక్షల ఖర్చుతో నిర్మించడం జరిగింది. కాలనీ పాఠశాలో పిల్లలకు ఆట వస్తువులు (40 వేలు)రూపాయల తో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అండెం ఫౌండేషన్ సభ్యులు మరియు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు గారు విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సేవా కార్యక్రమాలు చేస్తూ సేవా బావాన్ని కలిగియుండాలని అని గ్రామానికి మరిన్ని సేవలు అందించాలని కోరుతూ ఫౌండేషన్ డైరెక్టర్ ని మరియు సభ్యులని అభినందించారు,ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి మల్లె పాక సాయిబాబు, మండల అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, జిల్లా కౌన్సిలర్ మెంబర్ కత్తుల నరేష్,ఉప్పుల లింగయ్య,పూసపల్లి శ్రీనివాస్, శ్రీనివాస రావు, ఎల్లబోయిన భిక్షం,గడ్డం ఉప్పలయ్య,రమేష్,రఫిక్, సుధాకర్, గ్రామ పెద్దలు కుంచాల శ్రీనివాస్ రెడ్డి, మరికంటి శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు..

నివాళులు అర్పించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేపీహెచ్ బి కాలని 5 వ ఫేస్ పార్టీ కార్యాలయం వద్ద భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే తన జీవితాన్ని మహిళల హక్కులు, విద్య కోసం అంకితం చేసింది అని, బాల్య వివాహాలు, సతి, కుల వివక్ష వంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా కూడా ఆమె పోరాడారు. ఆమె సంఘ సంస్కర్త, విద్యావేత్త, మానవతావాదితో పాటు సమృద్ధిగా మరాఠీ రచయిత్రి అని అన్నారు. ఈ కార్యక్రమములో జనసేన పార్టీ కార్యనిర్వాహక జనరల్ సెక్రటరీ మండలి దయాకర్, నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , వేముల మహేష్ కలిగినీడి ప్రసాద్ ,సత్యసాయి, పోలే బోయిన శ్రీనివాస్ , మారుతి , గోపి ,హనుమ , బాలాజీ , పులగం సుబ్బు , సిద్దు , లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

ఎస్బిఐ బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత సేవింగ్ బ్యాంక్ అకౌంట్స్ అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఖమ్మం రోడ్ లో గల,ఎస్బిఐ బోనకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచితంగా సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ బుక్స్ ను బ్రాంచ్ మేనేజర్ ఎం మల్లిక్, క్యాషియర్ హబీబ్ పాషా అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖాతాలు విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడతాయని విద్యార్థుల కు ఉచితంగా సేవింగ్ బ్యాంక్ అకౌంట్స్ అందించామని తెలిపారు, రావినూతల పాఠశాల, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఎస్బిఐ ఉచిత సేవింగ్ అకౌంట్ అందించినందుకు ఎస్బిఐ బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఉపేందర్, హిందుజా, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-03-2025)MA_times of varha main (13-2).qxd 3/11/2025 5:55 AM Page 6

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 11-03-2025
6

గీత కార్మికులను పరామర్శించిన కల్లుగీత కార్మిక సంఘం నాయకత్వం..!

- రక్షణ కవచం పంపిణీ నత్త నడక
- వృత్తి చేసే వారందరికీ వెంటనే రక్షణ కవచం ఇవ్వాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కల్లుగీత కార్మికుల ప్రమాద నివారణకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయదలచిన కాటమయ్య రక్షణ కవచం వృత్తి చేసే వారందరికీ వెంటనే ఇచ్చి ప్రమాదాలు నివారించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.సోమవారం హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ లో ప్రమాదానికి గురై వైద్యం చేసుకుంటున్న జనగామ జిల్లాకు చెందిన బాల్నే శ్రీనివాస్ చిట కోడూరు గ్రామం, గోడిశాల శ్రీనివాస్ పెద్ద మడ్దూరు గ్రామం, తీగల పరశురాములు గొల్లపల్లి గ్రామానికి చెందిన ముగ్గురిని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు బోలగాని జయ రాములు, వి. వెంకట నరసయ్య, భాల్నే వెంకట మల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి చౌగావి సీతారాములు, బోయపల్లి సుధాకర్ , పరిదుల భాస్కర్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వీరికి రక్షణ కవచం ఇచ్చి ఉంటే ఈ ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో గోవింద్ అనే గీత కార్మికుడు రక్షణ కవచం వాడడం వల్ల చెట్టు పైనుండి జారినప్పటికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. ఇప్పుడు వృత్తి సీజన్ అయినందున చాలామంది తాటి చెట్టు పైనుండి జారి పడి ప్రమాదానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ స్కీం ప్రారంభించి 9 నెలలు అవుతుందని కానీ పంపిణీ నత్త నడక నడుస్తుందని ఇప్పటివరకు 18 వేల మందికి మాత్రమే ఇచ్చారని ఇంకా 2 లక్షల మందికి పైగా ఇవ్వాల్సి ఉందని దీనికి తగిన బడ్జెట్ లేకపోవడంతో పంపిణీ మరియు ట్రైనింగ్ నిలిచిపోయాయని అన్నారు. సంబంధిత బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు చొరవచేసి తగిన బడ్జెట్ కేటాయించి వెంటనే అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ తొమ్మిది నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా 360 మంది చెట్టుపై నుండి జారిపడ్డారని. 42 మంది చనిపోయారని. అందరికీ ఇవ్వకపోతే వారి ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియో ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతాం అని గత మూడు సంవత్సరాల నుండి చెట్టు పై నుండి పడి ప్రమాదానికి గురైన వారికి సుప్రజా హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ కి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరఫున అభినందనలు తెలియజేశారు. 66 మందికి ఉచితంగా వైద్యం అందించారని వారి సేవలు ఇదే విధంగా ఎల్లవేళలా ఉండాలని కోరారు. మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ యాదగిరిగుట్టలో జరిగిన కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సభలో ఇచ్చిన మాట ప్రకారం ప్రమాదం జరిగిన కల్లుగీత కార్మికులకు ఉచితంగా వైద్య సేవలందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

బీద కుటుంబానికి అండగా యూత్ ఫర్ సొసైటీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని దీపక్ నగర్ కి చెందిన నిరుపేద కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ అండగా నిలిచి, వారికి నిత్యవసరకులు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ, పట్టణంలోని దీపక్ నగర్ కు చెందిన వడ్లూరి శంకర్, విజయలక్ష్మి ల దంపతులకు కుమార్తె, కుమారుడులు కలరు. కూతురు మరుగుజ్జుతనంతో వికలాంగురాలు కావడం, భర్త శంకర్‌కి ఇటీవల ఆపరేషన్ జరగడం, పక్షవాతం రావడంతో నడవలేని పరిస్థితి ఏర్పడిందని, శంకర్ తల్లి వృద్ధురాలై మంచానికి పరిమితం కాగా, ఇంటి భారమంతా విజయ లక్ష్మి మీదే పడటంతో వారి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికంతో ఇబ్బంది పడుతున్న వారికి సొసైటీ ఆధ్వర్యంలో నెలకు సరిపడా నిత్యవస సరుకులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకెవరైనా వీరికి సహాయం చేయదలచుకుంటే సొసైటీని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సురేందర్, ఓజ్జ గణేష్, చోటు, మహేష్, అన్వేష్, చింటూ, కిరణ్ ,బన్నీ, శరత్ కుమార్, షారుఖ్ లు పాల్గొన్నారు.

బిసి సంఘ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకి ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిసి సంఘం నాయకులు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే సమాజంలో అసమతలు మీద అలుపెరగని పోరాటం చేశారని, మహిళ హక్కుల కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం కేసులో నేరస్తునికి జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణానికి కారణమైన నిందితునికి జైలు శిక్ష విధించడం జరిగిందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 05, 2016లో మంచిర్యాల నుండి మందమర్రి వైపునకు ద్విచక్ర వాహనంపై వస్తున్న పోలీస్ కానిస్టేబుల్ జక్కని శ్రీధర్ ను మందమర్రి నుండి మంచిర్యాల వైపుకు వెళుతున్నటువంటి లారీ (నెంబర్ ఏపి 20టిఏ 9549)అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఢీకొనడంతో బైక్ పై ఉన్నటువంటి శ్రీధర్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. మృతుని తండ్రి లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ తుకారాం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, 15 మంది సాక్ష్యులను విచారించి, నిందితుడిపై చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈకేసులో మంచిర్యాల మొదటి అదనపు జ్యుడీషియల్ జడ్జి సాక్ష్యుల వాదనలు విన్న అనంతరం సోమవారం నిందుతుడైన శేరి సుధాకర్ రెడ్డికి 18 నెలల జైలు శిక్షతో పాటు 8వేల రూపాయల జరిమానా విధిస్తూ, తీర్పు వెల్లడించారు. నిందితుడిపై వచ్చిన ఆరోపణలను న్యాయస్థానంలో రుజువు చేయుటకు సాక్ష్యులను ప్రవేశపెట్టి, వాదనలు వినిపించి, నేరాన్ని రుజువు చేసి, నిందితునికి శిక్ష పడేలా చేసిన కోర్టు డ్యూటీ అధికారులు మధుసూదన్, సురేందర్ తో పాటు లైజనింగ్ అధికారైనటువంటి వెంకటేశ్వర్లు లను మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ అభినందించారు.

హాల్, హ్యాపీ హెూమ్స్ గదులను అందుబాటులోకి తీసుకురావాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న హాల్, హ్యాపీ హెూం గదులను ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకురావాలని బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ)చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ కోరారు. ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న హాల్ గత ఎనిమిది సంవత్సరాల నుండి ప్రభుత్వ ఆధీనంలో నిరుపయోగంగా ఉందని, అదే విధంగా స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన హ్యాపీ హెూమ్స్ పేరిట నిర్మితమైన గదులు సైతం ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయని తెలిపారు. ఈ రెండింటిని ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, మండల అధ్యక్షుడు ఎండి మతిన్ ఖాన్, నాయకులు ఐలోని రాజు, ప్రజాసంఘాల నాయకుడు రామసాని శేఖర్ లు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో మహిళ పాత్ర అనిర్వచనీయం..

టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో

నారీ శక్తి పురస్కారాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సమాజాభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ సభ్యుడు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం, పట్టణ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ లు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్, సమిష్టి చేయూత వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో వల్లభాపూరపు సూర్య నారాయణ, పున్నమ్మ ల జ్ఞాపకార్థం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు నారీశక్తి పురస్కారాలు అందజేసి, ఘనంగా సత్కరించారు. ఈ ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, ముందుగా పున్నమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం వివిధ రంగాలకు చెందిన మహిళలు వైద్యురాలు డాక్టర్ సి మానస, పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్ పి భవాని, మహిళా కానిస్టేబుల్ పి సౌజన్య, ఎం అశ్విత, బ్యూటీ ట్రైనర్ గడ్డం మానస, కూచిపూడి నృత్య గురువు గట్టు శ్రావణి, వ్యాపారవేత్త బత్తుల సుజాత, పిఈటి శివాని తదితరుల మహిళలకు నారిశక్తి పురస్కారాలు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుకుంటున్నారని తెలిపారు. సమాజ కట్టుబాట్లు వల్ల గతంలో వంటింటికే పరిమితం కాగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వంటి మహనీయులు వారిలో చైతన్య నింపారని తెలిపారు. మొట్టమొదటి మహిళా వైద్యురాలైన విశేష సేవాలందించిన డాక్టర్ ఆనందీభాయ్ జోషి, అంతరిక్ష ప్రయాణం చేసిన కల్పనా చావ్లా, తొలి మహిళ ఐపీఎస్ అధికారిని కిరణ్ బేడీ తదితరాలు మహిళ లోకానికి ఆదర్శప్రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల సతీష్, రామిరెడ్డి, అసిస్టెంట్ మాస్టర్ సాయి లు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి

రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, వ్యవసాయ సాగులో చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ రాహుల్ బొజ్జలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి వ్యవసాయ సాగులో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వేసవికాలంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి పంట సాగు కొరకు నీటిని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వచ్చే 15 రోజులలో ప్రాజెక్టుల పరిధిలో లోతట్టు ప్రాంతాల వరకు వ్యవసాయ సాగుకు నీటిని అందించేందుకు ప్రణాళికబద్దంగా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బోర్వెల్, బావుల ఆధారిత పంటలకు సంబంధించి రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా తగు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ భూములలో తేమ కలిగి ఉండే విధంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు లేకుండా నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఒకే రకమైన పంట సాగుతో భూసారం తగ్గే అవకాశం ఉంటుందని, వాణిజ్య, కూరగాయలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ పంట సాగును చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు లేవని, పంట సాగుకు అవసరమైన నీటిని అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించాలని, సమస్యల పరిష్కరిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై అనుకూల వార్తా కథనాలు సైతం ప్రజల్లోకి వెళ్ళే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల ద్వారా పంట సాగులో చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించేందుకు సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పంటల సాగులో వ్యవసాయ, వ్యవసాయ విస్తరణాధికారులతో రైతులకు అవసరమైన మెళకువలు అందిస్తూ పంట సాగును ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచంలో డిజిటల్ చెల్లింపులలో దేశం ముందు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రపంచంలో అత్యధిక డిజిటల్ చెల్లింపులు జరిపే దేశాల్లో భారతదేశం ముందుందని, ఇందుకు పొదుపు సంఘాల మహిళలు సైతం కారణమని పట్టణ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ తెలిపారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలో స్వయం సహాయక బృందాల సభ్యులకు, రైతులకు డిజిటల్ చెల్లింపులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ శాఖ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు బివిల్ రాయుడు, ఎమ్ హరీష్ లు హాజరై, డిజిటల్ చెల్లింపుల వలన ప్రయోజనాలు, నగదు రహిత చెల్లింపులు జరిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మాట్లాడుతూ, నగదు రహిత లావాదేవిలతో డిజిటల్ యుగంలో కొత్త అధ్యాయం మొదలైందని, ఇప్పుడు రైతులు సైతం వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్లో అమ్మేటప్పుడు, విత్తనాలు, ఎరువులు తదితర అవసరాలకు డిజిటల్ విధానాల తోనే చెల్లింపులు చేస్తున్నారని తెలిపారు. ఇందిరా క్రాంతి పథకం సిసి చారి మాట్లాడుతూ, డిజిటల్ లావాదేవి లు జరిపేటప్పుడు పాస్వర్డ్ విషయంలో గోప్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ అధికారి రాజేష్, గండె రాంచందర్, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ లో పథకం సాధించిన అక్షయ్

సన్మానించి కాంగ్రెస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బాడీ బిల్డింగ్ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన పట్టణానికి చెందిన అక్షయ్ ని సోమవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అక్షయ ని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకుడు మంద తిరుమల్ రెడ్డి, యువజన నాయకులు రాయబారపు కిరణ్, బియ్యపు రవి కిరణ్ యాదవ్ లు మాట్లాడుతూ, జిల్లాలోని నస్పూర్ లో తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీలలో సుమారు 100 మంది పైగా క్రీడాకారులు జిల్లాల నుంచి పాల్గొనగా, పట్టణానికి చెందిన అక్షయ్ 70 కిలోల విభాగంలో మొదటి బహుమతి సాధించాడని తెలిపారు. అక్షయ్ ఇదేవిధంగా మరిన్ని విజయాలు సాధిస్తూ, ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ నాయకులు సురేందర్, అన్వేష్,పసునూరి రాము, మణిదీప్, చింటూ , ఆంజనేయులు లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
11-03-2025

నవీపేట్ మండలంలో చిరుత పులి కలకలం...

ఆనవాళ్లను గుర్తించిన అటవీ శాఖ అధికారులు....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / నవీపేట్

నిజామాబాదు జిల్లా నవీపేట్ మండలం యంచ గ్రామ పంచాయితీ పరిధిలోని ఆల్జాపూర్ గ్రామ శివార్లలో చిరుత పులి సంచారం కలకలం రేపింది..అల్జపూర్ గ్రామ శివార్లలో ఒక ప్రదేశంలో చిరుత పులి అడుగులు గుర్తించిన గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు..దీంతో గ్రామానికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు అవి చిరుత అడుగులుగా నిర్ధారించారు. గతం లో సైతం అల్జాపూర్ లో చిరుతను ప్రత్యక్షం గా చూసిన అటవీ శాఖ అధికారులు బోన్ ఏర్పాటు చెయ్యడంతో చిరుత బోన్ కి చిక్కింది.. ప్రస్తుతం మళ్ళీ చిరుత సంచారం ఆనవాళ్లు కనబడడంతో గొర్ల కాపరులు, గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు..చిరుత పులిని పట్టుకొనేందుకు అటవీ శాఖ అధికారులు మరొక బోన్ ఏర్పాటు చెయ్యాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన అంబటి పద్మ తన భర్త పక్షవాతంతో బాధపడుతున్నాడని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, తాను గతంలో మహిళా సంఘాల రాష్ట్ర స్థాయి శిక్షకురాలిగా, రైతు సంఘాల శిక్షకురాలిగా, ఎన్నికల సర్వేలో సైతం పని చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన బార్ల కాంతమ్మ తాను ధరణి పోర్టల్లో చేసుకున్న దరఖాస్తును పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన పోతురాజుల పోచయ్య తనకు అక్కలపల్లి గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ధరణి వచ్చిన తరువాత లావుని పట్టాగా చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన లింగం రేవతి తాను అంగన్వాడీ టీచర్ గా పని చేసి పదవీ విరమణ పొందానని, ఈ క్రమంలో తనకు రావలసిన రిటైర్మెంట్ బెన్ఫిట్స్, ఆసరా ఫించన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన సంబారి అంజయ్య తనకు గల పట్టా భూమి నిషేధిత జాబితాలో చూపుతుందని, తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్ద్ గ్రామానికి చెందిన బియ్యాల నిరోష తమ కుటుంబం గత 40 సంవత్సరాలుగా గ్రామ శివారులోని భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఈ భూమికి తమకు అసైన్మెంట్ పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

కార్మికుడు మృతిని గని ప్రమాదంగా గుర్తించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకే 1ఏ గనిలో సోమవారం మొదటి బదిలీ లో మ్యాన్ రైడర్ వద్ద విధులు నిర్వహిస్తూ, పసునూరి రామచందర్(31) జనరల్ మజ్దూర్ కార్మికుడు మృతి చెందడం బాధాకరమని, ఆయన మృతిని గని ప్రమాదంగా గుర్తించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ డిమాండ్ చేశారు. జిల్లాలోని సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో కార్మికుని మృతదేహాన్ని సందర్శించి, అతని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధులు నిర్వహిస్తూ అస్వస్థతకు గురై, పూర్తిస్థాయిలో వైద్యం అందేలోపే కార్మికుడు మృతి చెందడం చాలా దురదృష్టకరమని, కార్మికుని మరణంపై తగిన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అనేక కోట్ల లాభాలు అర్జిస్తున్న సింగరేణిలో విధి నిర్వహణలో కార్మికులు అస్వస్థతకు గురైయితే సరైన వైద్యం అందించలేని దుస్థితిలో యాజమాన్యం ఉండడం సరైనది కాదన్నారు. ప్రతి గని పై సిపిఆర్ చేయడానికి నిపుణులైన సిబ్బందిని కేటాయించాలని డిమాండ్ చేశారు. గెలిచిన సంఘాలు వైద్య సేవల పట్ల పూర్తిస్థాయి ఒప్పందాలు చేసుకోకపోవడం వలన వైద్య సేవలు అందడం లేదని ఆరోపించారు. ఇటీవల తరచుగా గనులలో కార్మికులు అస్వస్థతకు గురవుతున్న తీరుపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి, కార్మికుల ప్రాణాలకు భరోసా కల్పించేలా వైద్య సేవలు మరుగుపరచాలని, అన్ని ఏరియా ఆసుపత్రులలో నియమించాలన్నారు నిపుణులైన వైద్యులను నియమించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గని లోపల జరిగిన మరణాలు అన్నింటిని గని ప్రమాదాలు గా గుర్తిస్తూ, బ్యాంకులచే చేసుకున్న ఇన్సూరెన్స్ ను సైతం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అలువాల సంజీవ్, శ్రీధర్ లు పాల్గొన్నారు.

భూవివాదాల పరిష్కారానికై ప్రజావాణి సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం భూ తగాదాలపై మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఆర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పట్టణ తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం భూ వివాదాలకు సంబంధించిన దరఖాస్తులను అర్జిదారుల నుండి స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న భూ వివాదాలను పరిష్కరించేందుకు మండలం లోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, ఎస్టెచ్ఓ లు ప్రతి సోమవారం భూ వివాదాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి, వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం భూ వివాదాల పరిష్కారాలకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని రైతులు, పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ లు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రజస్వ మండలాధికారి కార్యాలయంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ మహిళా ఉద్యోగులందరు కలిసి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో గూడూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముందుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్తమ మహిళలుగా ఎంపికైన వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ రమేష్, దండేపల్లి తహశీల్దార్ సంధ్యారాణి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దు

గైర్హాజరు కార్మికులు సక్రమంగా విధులకు హాజరు కావాలి

కేకే 5 గని ఇంచార్జ్ మేనేజర్ రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి గైర్హాజరు ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకావాలని, నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని ఏరియాలోని కేకే 5 గని ఇంచార్జ్ మేనేజర్ రమేష్ సూచించారు. సోమవారం ఏరియాలోని కేకే 5 గని పై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయన్నారు. కార్మికులు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే, వాటిని తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడంతో సమస్య పరిష్కారానికి మార్గం దొరుకుతుందని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుండి గైర్హాజరుకు సంబంధించి ఉత్తర్వులు వచ్చాయన్నారు. దీనిలో భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మాస్టర్లు, ఉపరితల కార్మికులు 20 మాస్టర్లు చేయాల్సి ఉంటుందని వివరించారు. గైర్హాజరు కార్మికులకు ప్రతినెలా కౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు. తరచూ విధులకు గైర్హాజరయ్యి, తగినన్ని మాస్టర్లు లేక, డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని వివరించారు. దీనితో డిస్మిస్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని, దీన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తే కొద్ది రోజులు సర్ఫేస్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పని లేకుండా విధులకు గైర్హాజరవుతూ, అటు వారి కుటుంబాలకు, ఇటు సింగరేణికి భారం కావద్దని కోరారు. గైర్హాజరు కార్మికులు విధులకు హాజరయ్యేందుకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, వారిలో మార్పు వచ్చి, విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని సంక్షేమ అధికారిని ఆకుల రవళి, కార్యాలయ సూపరింటెండెంట్ బుచ్చయ్య లు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల ఎస్ఈ గంగాధర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని పాలచెట్టు రామకృష్ణాపూర్ 33/11 కెవి సబ్ స్టేషన్ లో నూతనంగా ఊరు రామకృష్ణాపూర్ ఫీడర్ కి వ్యాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్(విసిబి) అమర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా సమ్మర్ ప్లానింగ్ ను దృష్టిలో పెట్టుకొని, విసిబి ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ ఆపరేషన్స్ ఎంఎం ఖైసర్, డిఈ ఎంఆర్టి రాజన్న, క్యాతనపల్లి మున్సిపల్ ఏఈ ప్రభాకర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్‌కు ఘన వీడ్కోలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రామగుండం పోలీస్ కమిషనర్ గా విధులు నిర్వహించి సిఐడి విభాగానికి బదిలీపై వెళ్తున్న రామగుండం సిపి ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి కి కమిషనరేట్ అధికారులు, సిబ్బంది సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. కమిషనర్ హెడ్ క్వార్టర్స్ లో బదిలీపై వెళ్తున్న ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి కి ముందుగా పోలీసుల గౌరవ వందనాలు సమర్పించి, గజమాలతో సత్కరించి, వాహనంలో ఆయనను హెడ్ క్వార్టర్స్ గేట్ వరకు కమీషనర్ పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కలిసి వాహనానికి ఏర్పాటు చేసిన త్రాడు ను లాగి, సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పనిచేసిన సమయం, చేసిన కార్యక్రమాలు మరువలేని వని, అవి ఎంతో తృప్తిని ఇచ్చాయన్నారు. 13 నెలల పాటు తనకు సహకరించిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి, సిపిఓ సిబ్బందికి, ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కష్టపడుతూ, అందరి సమన్వయంతో, పార్లమెంట్ ఎన్నికలను, వివిఐపి ల కార్యక్రమాలు, పోటీ పరీక్షలు, పండగలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తిచేయడం జరిగిందని, కమీషనరేట్ లో పనిచేయడం సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఇక్కడ అధికారులు, సిబ్బంది సమన్వయం, జట్టు లాగా అందరు కలిసికట్టుగా పని చేయడం బాగుందని తెలిపారు.

ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లో పలు సమస్య లపై పర్యటించిన ఇంచార్జి బండి రమేష్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ నియోజకవర్గ పరిధిలోని , ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో హస్మత్ పెట్ లో సోమవారం విస్తృతంగా పర్యటించారు.స్థానిక నాయకులు ప్రస్తావించిన సమస్యలపై ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించాలిందిగా సూచించారు. ముందుగా డివిజన్ పరిధిలోని సర్వేనెంబర్ 1 లో ఉన్న 108 ఎకరాల ప్రభుత్వ స్థలానికి, ప్రస్తుతం కేవలం రెండు ఎకరాలు మాత్రమే ఉందని స్థానికులు పేర్కొన్నారు. దీనిపై వెంటనే ఎమ్మార్వో ఆర్డీవోలతో రమేష్, మాట్లాడారు. కబ్జాకు గురైన స్థలం ఎవరి చేతిలోకి పోయిందో సర్వే చేసి తేల్చాల్సిందిగా సూచించారు. మిగిలిన స్థలంలో స్థానిక ప్రజల అవసరాల మేరకు కమ్యూనిహాలు ఇతర అవసరాల కోసం కేటాయించాలని సూచించారు. వడ్డెర బస్తి స్మశాన వాటికలో కనీస అవసరాలు బోరు, స్నానాలగది ఏర్పాటు చేయాలని సంబంధిత ఈఈకి సూచించారు. అనంతరం అంజయ్య నగర్ లో ఖాళీగా ఉన్న రెండు వేల గజాల స్థలం, కబ్జా కాకుండా కాంపౌండ్ వాల్ కట్టడం నిర్మించాలని, ఆంజనేయ నగర్ లో సర్వేనెంబర్ 57 లో ఉన్న స్థలంలో యాదవ సోదరులకు మల్లన్న దేవాలయం నిర్మించాలని, స్థానికులు కోరడం జరిగింది .ఆయా సమస్యల పరిష్కారం కోసం రమేష్, సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, మల్లికార్జున యాదవ్, రాజేందర్, అస్లాం, అంజాద్ ,లక్ష్మయ్య విజయలక్ష్మి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 11-03-2025
8

మహిళా విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు పంపిణి..

అనన్య సంస్థ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్య శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జె ఎన్ టి యూ హెచ్) ఇంజనీరింగ్ కళాశాల (యూ సి ఈ ఎస్ టి హెచ్) బెంగళూరు కేంద్రంగా ఉన్న అనన్య (అనన్య) ఎన్‌జీఓ మధ్య కుదిరిన ఒప్పందం, ఏం ఓ యూ, భాగంగా, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన యువ మహిళలను ప్రోత్సహించేందుకు అనన్య సంస్థ 15 ల్యాప్‌టాప్‌లను జె ఎన్ టి యూ హెచ్, యూ సి ఈ ఎస్ టి హెచ్ విద్యార్థినులకు ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా, పంపిణీ చేసింది.ఈ ల్యాప్‌టాప్ పంపిణీ కార్యక్రమం జె ఎన్ టి యూ హెచ్ వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో నిర్వహించబడింది.ముఖ్య అతిథులు ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి, వైస్ ఛాన్సలర్, జె ఎన్ టి యూ హెచ్,యూ సి ఈ ఎస్ టి హెచ్, ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి, రెక్టర్, జె ఎన్ టి యూ హెచ్, మహాలక్ష్మి పార్థసారథి, సీఈఓ, అనన్య, ప్రొఫెసర్ జి. వెంకట నరసింహ రెడ్డి, ప్రిన్సిపల్, ప్రొఫెసర్ వి. పద్మావతి, వైస్-ప్రిన్సిపల్, యూ సి ఈ ఎస్ టి హెచ్, ప్రొఫెసర్ కె. సురేష్ బాబు, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, అనన్య సంస్థ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్య శిక్షణ కూడా అందిస్తోంది, తద్వారా కళాశాల వృత్తి జీవితాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు తోడ్పడుతోంది. దీనిలో భాగంగా, "ప్రాంప్ట్ ఇంజినీరింగ్" పై అనన్య ఒరాకిల్ వాలంటీరింగ్ సెషన్ సీఆర్ సి, సెమినార్ హాల్, జెఎన్ టియూహెచ్, యూ సి ఈ ఎస్ టి హెచ్ లో 2వ, 3వ సంవత్సర బి.టెక్. (సీఎస్ఇ, ఎఐ ఏం ఎల్ సైబర్ సెక్యూరిటీ) మహిళా విద్యార్థుల కోసం నిర్వహించారు.

రావినూతలలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు స్త్రీల విద్యాభివృద్ధి హక్కుల కోసం కృషిచేసిన తొలి మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే 194 వర్ధంతి సందర్భంగా సోమవారం రావినూతల గ్రామంలో మహిళా ప్రజా సంఘాల ఆధ్వర్యం లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతున్నారంటే దానికి మూల కారణం సావిత్రిబాయి పూలే ఇప్పటి బాలికలు ఆమెని ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని ఆమె స్ఫూర్తితో మహిళల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో, గుండ గాని నరసింహ , శాఖ కార్యదర్శిలు మందా వీరభద్రం డాక్టర్ కొంగర భూశయ్య, మాజీ ఎంపిటిసి గండు సైదులు, మాజీ వార్డ్ మెంబర్ లావురి వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్, దొండపాటి సత్యనారాయణ, ఎరగని నాగరాజు, వంగ నాగేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సభ్యులు జోనిపోయిన గురవయ్య, బానోతు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన భువనగిరి మున్సిపల్ పాలన?

- పొంచి ఉన్న వేసవి మండుటెండలు.. అడుగంటి పోతున్న భూగర్భ జలాలు
- సమ్మర్ క్రాష్ ప్రోగ్రాంను సిద్ధం చేయని కమిషనర్-మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు
- సమస్యల పరిష్కారం కోరుతూ భువనగిరి మున్సిపాలిటీ చుట్టూ తిరుగుతున్న ప్రజలు
- మీటింగ్‌ల పేరిట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్?

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

సైన్ బోర్డోర్డు లేని భువనగిరి మున్సిపల్ కార్యాలయం

నీటిపై నియంత్రణ లేని మున్సిపల్ అధికారులు, ట్యాంకుల నుండి పొర్లిపోతున్న త్రాగు

భాగ్యనగరానికి కూతవెట్టు దూరంలో చారిత్రాత్మిక భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో సుమారు 79 వేల అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారు. ఎండాకాలం పూర్తిస్థాయిలో రాకమునుపే ఫిబ్రవరి నెల నుండి తీవ్రమైన ఎండలు మండిపోతున్నాయి. మరోవైపు భూగర్భ జలాలు పదివడిగా అడుగంటి పోతున్నాయి. ప్రజల దాహార్తి తీర్చేందుకు భువనగిరి మున్సిపల్ యంత్రాంగం సమగ్ర సమ్మర్ క్యాష్ ప్రోగ్రాంను ముందస్తుగా చేపట్టాల్సి ఉంటుంది. మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో నెలకొన్న, నెలకొనబోవు నీటి ఎద్దడి నివారణ కోసం పటిష్టమైన చర్యలతో కూడిన ప్రణాళికను సిద్ధం చేసి ఉన్నత అధికారుల దృష్టికి నిధులు మంజూరు కోసం ప్రతిపాదనలను పంపించాల్సి ఉంటుంది. అంతేగాక ప్రతి వార్డులలో నెలకొన్న త్రాగు నీటి నివారణ కోసం మున్సిపల్ కమిషనర్ తో పాటు ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఇప్పటికే దృష్టి సారించాల్సి ఉండే, అంతేగాక తీవ్ర స్థాయిలో ఎండలు కాయకముందే మున్సిపల్ పరిధిలో నెలకొని ఉన్న వివిధ వార్డులలో ఎటువంటి పరిస్థితుల్లో ఎదుర్కోవాలో వాటి పరిష్కార మార్గాల కోసం మాజీ కౌన్సిలర్లు మరియు ముఖ్యులతో చర్చించి ముందస్తు చర్యలను తీసుకోవాల్సి ఉంటుంది. అంతేగాక నీటి సరఫరా లీకేజీలు, ట్యాంకుల నుండి పొరలి పోతున్న నీటి ట్యాంకులను వాటర్ లైన్మెన్లు గుర్తించి అరికట్టాల్సి ఉంటుంది. నీటి వినియోగం, పొదుపుపై ఆయా వార్డుల ప్రజలతో మున్సిపల్ కమిషనర్, డిఇఇ, ఏఈలతో మున్సిపల్ కమిషనర్ అవగాహన సదస్సులను నిర్వహించాల్సింటుందన్న ఆలోచన వారిలో కలగకపోవడంతో ప్రజలు ఆశ్చర్య చాకితులవుతున్నారు. అంతేగాక ప్రజల సూచనల మేరకు తీసుకోవాల్సిన చర్యల కోసం యత్నించదం మరిచి కార్యాలయాలయాలలోని ఫ్యాన్‌ల కింద కాలం గడుపుతున్నట్లు ప్రజలు భావిస్తున్నారు.మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి హాయంలో పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేకంగా 5.70 లక్షల లీటర్ల కృష్ణ నది జలాలను సైనిక్ పురి నుండి భువనగిరి వరకు తాగునీటి సరఫరా కోసం ప్రత్యేకంగా వాటర్ పైప్ లైన్ వేయించిన విషయం తెలిసింది. అప్పట్లోనే తాతనగర్‌లో 15 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన మెయిన్ పంప్ హౌస్ ను నిర్మించడమే గాక ఆర్ అండ్ బి, సాయిబాబా గుడి, అర్బన్ కాలనీలో లక్షలాది లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకులను గతంలో నిర్మించారు. పట్టణ పరిధిలో కలిగి ఉన్న సుమారు 12వేల ట్యాప్ కనెక్షన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీటిని మూడు రోజులకు ఒకసారి, గంట, గంటన్నర పాటు నీళ్లను సరఫరా చేసేవారు. అంతేగాక భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో కలిగి ఉన్న ఏజిఎల్ కంపెనీకి కూడా కృష్ణా జలాలను సరఫరా చేసేవారు.మున్సిపల్ అధికారులు అందజేసిన స్టేట్‌మెంట్ ప్రకారం కృష్ణా జలాలకు అదనంగా నీటి సరఫరా కోసం 128 పవర్ బోర్లు, మరో రెండు అద్దె బోర్లు కలిగినట్లు తెలుస్తోంది. పట్టణాల్లో కలిగి ఉన్న జనాభా మేరకు త్రాగునీటి సరఫరా ఎలా చేయాలో అన్న ప్రణాళికను ఇంజనీరింగ్ విభాగమ అధికారులు సిద్ధం చేయకపోవడం వారి అలసత్వానికి నిదర్శనమని భువనగిరి పట్టణ ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి మున్సిపల్ అధికారులు తెలుపుతున్న అటు ఇటు లెక్కల ప్రకారం పట్టణ పరిధిలో 22 హ్యాండ్ పంపులు ఉన్నట్లు తెలుస్తుంది. కానీ మున్సిపల్ అధికారులు ఆయా వార్డులలో కలిగి ఉన్న హ్యాండ్ పంపులను పరిశీలించి ప్రజలు వాటిని వాడుతున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలించినట్లు ఎవరు తమతో అడగలేదని ఆ అవార్డుల ప్రజలు తెలుపుతున్నారు. ఒకవేళ తీవ్రమైన త్రాగు నీటి ఎద్దడి ఏర్పడితే ఏ వార్డులలో ఎన్ని వాటర్ ట్యాంక్ ఎన్ని ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్న ప్రణాళిక మున్సిపల్ అధికారుల వద్ద లేకపోవడం శోచనీయమని తెలుస్తుంది. వార్డు వైజ్‌గా చేయాల్సిన నీటి సరఫరా, యాక్షన్ ప్లాన్ మున్సిపల్ అధికారుల వద్ద లేకపోవటం వారి దయనీయస్థితికి నిదర్శనం. పై విషయాలపై మున్సిపల్ కమిషనర్ వివరణ తీసుకోవడానికి వెళ్లిన విలేఖర్లకు మున్సిపల్ సిబ్బంది ఇచ్చిన సమాధానం కమిషనర్ మీటింగ్‌ల కోసం కలెక్టరేట్ కార్యాలయానికి వెళుతున్నారని వివరించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ డిఈఈ కొండలరావుతో సంప్రదించగా వీరే వారికి మాట్లాడిన 20 నిమిషాల అనంతరం ఆయన తన గుమస్తాను పిలిపించి వీరికి కొన్ని రోజుల క్రితం ఒక స్టేట్‌మెంట్ తయారు చేశాం కదా ఆ ప్రతి వారికి ఇవ్వమని అశ్రద్ధగా సమాధానివ్వడం జరిగింది, కాకి లెక్కల స్టేట్‌మెంట్ కాకుండా నీటి సరఫరాపై మున్సిపల్ అధికారులు తయారుచేసిన వార్డ్ వైజ్ సమ్మర్ యాక్షన్ ప్లాన్ ఇవ్వమని అడగగా, మినిమం నెంబర్ ఆఫ్ టాంకర్స్ కెన్ బి ఫీల్డ్ ఫ్రమ్ ఎగ్జిస్టింగ్ ఫీలింగ్ పాయింట్ స్టేట్‌మెంట్‌ను చూసుకోండి వివరాలు అని అంటూ వివరించకుండా జిల్లా పత్రిక ప్రతినిధులకు ఇవ్వకుండా అశ్రద్ధగా సమాధానమివ్వడం ఆయన చిత్తశుద్ధిని వివరిస్తుంది. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు కలిసి భువనగిరి పట్టణంలో కలిగి ఉన్న వార్డలవారీగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయడం, సత్వర నీటి సరఫరా కోసం తీసుకోవాల్సిన యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలి

మాజీ భువనగిరి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

ప్రతి వేసవికాలంలో మందస్తుగా భువనగిరి పట్టణంలోని మాజీ వార్డు కౌన్సిలర్లు ఆయా అవార్డులలో కలిగి ఉన్న సీనియర్ సిటిజన్లతో సమావేశాలు ఏర్పాటు చేసి, త్రాగునీటి సరఫరా పై సలహాలు సూచనలు తయారు చేసే సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను మున్సిపల్ అధికారులు సిద్ధం చేసే వారిని ఆయన తెలిపారు. ఈసారి ఎండలు తీవ్రంగా ఉండబోను ఉన్నాయని శాస్త్రజ్ఞులు ఇప్పటికే తెలుపుతున్నారని ఆయన తెలిపారు. మార్చ్ 10వ తారీఖు వరకు మున్సిపల్ అధికారులు ఎటువంటి కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయ కపోవడం శోచనీయమని ఆయన విచారం వ్యక్తపరిచారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ఇంజనీర్ విభాగం అధికా రులు ఆ అవార్డుల వారీగా క్యాష్ ప్రోగ్రామ్ సిద్ధం చేసి ప్రజల కు వివరించాలని, వారి సూచన మేరకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసి నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా నివేదిక పంపించాలని ఆయన కోరుతున్నారు.

దద్దరిల్లిన పార్లమెంట్

మొదటి పేజీ తరువాయి)..

దీంతో డీఎంకేతో సహా ప్రతిపక్షాలు ఒక్కసారిగా పోడియం వద్దకు దూసుకొచ్చి ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి, మంత్రి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాల హోరెత్తించారు. దక్షిణాది రాష్ట్రాలను బలిపశువులను చేయడాన్ని ఆపాలని నినాదాలతో సభ దద్దరిల్లింది. దీంతో సభలో తీవ్రమైన గందరగోళం నెలకొంది. వెంటనే సభను స్పీకర్ ఓం బిర్లా వాయిదా వేశారు. అనంతరం డీఎంకే ఎంపీ కనిమొళి మాట్లాడుతూ మంత్రిపై హక్కుల తీర్మానం ప్రవేశపెతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఈపీపై సంతకం చేయకపోతే, త్రిభాషా విధానాన్ని ఆమోదించకపోతే, తమిళనాడులో పాఠశాల విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.2,000 కోట్లకు పైగా నిధులు విడుదల చేయమని కేంద్రం చెప్పడం దారుణమన్నారు. ఎన్ఈపీపై డీఎంకే ప్రభుత్వం ఆందోళనలు లేవనెత్తుతుందని, ఆ విధానాన్ని పూర్తిగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు సంబంధించిన నిధులను ఎన్ఈపీతో అనుసంధానించకూడదని అన్నారు. తమ వైఖరిలో మార్పు ఏమీ లేదని, మంత్రి తమను అబద్దాల కోరులు, అనాగరికులు అని అనడం సిగ్గు చేటని విమర్శించారు. తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడారని, తాము ఏ భాషకూ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ తమను అనాగరికులు అని పిలవడం దారుణమని, దీనిపై తమ నాయకులతో చర్చించి మంత్రిపై ప్రివిలేజ్‌మోషన్ ఇస్తామని అన్నారు.

అవసరమైతే ఢిల్లీలో ధర్నా

మొదటి పేజీ తరువాయి)..

మెట్రో ఎక్కడుందని సిఎం ప్రశ్నించారు. మెట్రో తానే తెచ్చానని కిషన్ రెడ్డి చెబుతున్నందునే తాము నిధులు తీసుకురమ్మని కోరుతున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులు తెచ్చి ఉంటే, తానే స్వయంగా సన్మానిస్తానని సిఎం స్పష్టం చేశారు. కనీసం అఖిలపక్ష సమావేశానికి కూడా కిషన్ రెడ్డి రాలేదని, కేంద్రం నుంచి నిధులు తెస్తే తాము తిరస్కరించమా? అని ఆయన ప్రశ్నించారు. త్రిబుల్ ఆర్ ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని గతంలో మోడీ హామీ ఇచ్చినందునే తాము అడుగుతున్నామని రేవంత్ స్పష్టం చేశారు. రింగ్‌రోడ్డు అంటే పూర్తి వలయాకారంలో ఉండాలి, కానీ, సగం ఇచ్చి దానిని రింగ్ రోడ్డని ఎలా అంటారని? సిఎం రేవంత్ విమర్శించారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినా, బిజెపి నేతలు హాజరుకాలేదని ఆయన దుయ్యబట్టారు. కెసిఆర్‌పై ఉన్న భయంతోనే కిషన్ రెడ్డి ఈ సమావేశానికి రాలేదేమోనని ముఖ్యమంత్రి రేవంత్ ఎద్దేవా చేశారు. కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ప్రాజెక్టులు ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటుంది రాష్ట్ర బిజెపి నేతలేనని సిఎం రేవంత్ మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేసి గండపెండేరం తొడుగుతానని ఆయన పేర్కొన్నారు.

పంటల పరిరక్షణే ప్రభుత్వ కర్తవ్యం

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- చేతికొచ్చిన పంటను కాపాడేందుకు రంగంలోకి దిగాలి
- అధికార యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలి
- చివరి ఆయకట్టు వరకూ సాగు నీరు అందేలా చూడాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు ఉత్తమ్, తుమ్మలపాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

చేతికొచ్చిన పంటను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సాగునీటి విషయంలో అసత్య ప్రచారాలు ఎక్కువ అవుతున్నాయని, ఈ విషయంలో నీటిపారుదల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సోమవారం సాయంత్రం డాక్టర్ బి. ఆర్. అంబెడ్కర్ సచివాలయం నుంచి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర వ్యవసాయ శాఖా కార్యదర్శి రఘునందన్ రావు టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్ సి.యం.డి ముషారఫ్ తదితరులతో కలసి రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్.పి లు, వ్యవసాయ శాఖాధికారులు, విద్యుత్ శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతాంగానికి తోడ్పడాలి.. మంత్రి ఉత్తమ్ ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ పంట మరో 15 రోజుల్లో చేతికి రానున్నందున ఆయా జిల్లాల అధికారులు సమన్వయంతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతాంగానికి తోడ్పాటు నందించాలని ఆయన సూచించారు. యాసంగి పంటకు సాగు నీరు చివరి ఆయకట్టు వరకు అందించేందుకు నీటిపారుదల శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇప్పటి వరకు ఎటువంటి అవాంతరాలు లేవని అన్నారు.

పంట నష్టం గురించి జరుగుతున్న ప్రచారం సత్య దూరం..
మంత్రి తుమ్మల వ్యవసాయ శాఖామంత్రి
తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..

క్షేత్ర స్థాయిలో నిజనిజాలు తెలుసుకోకుండా పంట నష్టం గురించి జరుగుతున్న ప్రచారం సత్య దూరమన్నారు. ఇటువంటి విషయంలో అధికారులు తక్షణమే రంగంలోకి దిగి నివారణ చర్యలు చేపట్టాలన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర సమాచారం తెప్పిస్తున్నాం...

శాంతి కుమారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
శాంతికుమారి మాట్లాడుతూ..

ప్రభుత్వ ఆదేశానుసారం రబీ పంట విషయంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా సమగ్ర సమాచారం తెప్పిస్తున్నామన్నారు. అందులో భాగంగానే నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుని అన్నపూర్ణ సాగర్ నుంచి రంగనాయక సాగర్ కు 1.5 టి.యం.సి నీటిని విడుదల చేయడంతో పాటు పంప్ హౌజ్ ల మరమ్మతులు చేపట్టినట్లు ఆమె వివరించారు.

యాసంగి పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం..
కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., జిల్లాలో యాసంగి పంటల పరిస్థితిని నిరంతరం నిశితంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. ముఖ్యంగా వరి పంట చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్లో మొత్తం 4.19 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారని కలెక్టర్ మంత్రుల దృష్టికి తెచ్చారు. ఇందులో 2.38లక్షల ఎకరాలు చెరువులు, కాలువల కింద ఆయకట్టు కలిగి ఉండడం వల్ల సాగు జలాలకు ఎలాంటి ఇబ్బందులు లేదని అన్నారు. బోరు బావుల పైన ఆధారపడి మరో లక్షా 80 వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నారని తెలిపారు. భూగర్భ జలాలు కొంతమేర తగ్గడం వల్ల భీమ్గల్, ధర్పల్లి, సిరికొండ, ఇందల్వాయి, జక్రాన్పల్లి, డిచ్పల్లి మోపాల్ మండలాల్లో సుమారు 1100 ఎకరాలలో వరి పంటకు సాగునీటి కొరత నెలకొందని అన్నారు. పై ప్రాంతాలలోనూ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సాగునీటిని అందించి పంటలు కాపాడుకునేలా అందుబాటులో ఉన్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ, నీటి పారుదల, విద్యుత్ తదితర శాఖల అధికారులను సమన్వయపర్చి, నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సాగునీటి సరఫరాను పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీ.పీ సాయి చైతన్య, అధికారులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999